# సంత్ నిరంకారీ

₹ 10/-

జనవరి 2014 ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక విడిప్రతి వెల రూ.10/-

SANT NIRANKARI JANUARY 2014



# SANT NIRANKARI TELUGU
# సంత్ నిరంకారీ
ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

**JANUARY 2014** (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 16 సంచిక : 1



EDITOR
**Dr. K. GOPALA KRISHNA**

PUBLISHER
**MOHINI AHUJA**

**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Website : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360



**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad
Ph: 040-66662976

**Each Copy : Rs. 10/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 100/-
THREE YEARS SUBSCRIPTION-Rs.250/-
10 YEARS Rs. 600
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : €15
America : $20 Canada / Australia $25

**LIFE SUBSCRIPTION (20 Yrs.)**
India / Nepal - Rs. 1000/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : €200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-


## విషయసూచిక


**సంపాదకీయం**
మానవత్వపు విలువలు మరియు ఏకత్వ సంగమం -కె.గోపాలకృష్ణ ...2
**శ్రీ గురువచనామృతం-** సద్గురు నిరంకారీ బాబాజీ .....3

1. **వ్యాసాలు**

భావం (భక్తి గీతం) -కోనేటి సూర్యవతి ...10
సేవకుడు - సుబ్రహ్మణ్యం లలిత....10
వెంటవచ్చు ధనము - శ్రీ లక్ష్మి.... 11
ఆత్మ జాగృతి - దాట్ల విజయకుమారి....13
2014 నూతన సంవత్సరం శుభాకాంక్షలు-బడిపట్లరత్నాకర్ ....15
సద్గురువు -ఆర్. రామసీత...16
సూక్తులు - మారం వేణుగోపాల్....17
సద్గురువు-ఉపకారి -సీతామహాలక్ష్మి....18
మానవుడు - దానవుడు -శాంత.....19
చందన పరిమళ బంధం -సురేష్....20
సద్గురు బాబాజీ - పి.వి.రావ్......22
జ్ఞానం పొందిన తర్వాత భక్తుడు - మాణిక్య ప్రభు....23
మోక్షపద ప్రాప్తి - డా. గోపాల్ మోహన్ సక్సేనా.....24

2. **భక్తి గీతాలు**

సృష్టిలోని మనిషి జన్మధన్యం - సి.హెచ్.జనసీశ్వరి...26
నివేదన - సుశీలా రాణి.....27
మానవజీవితం ఒక ఆట - ఆనందంగా జీవించాలి. - బాల సరస్వతి....28

3. బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం మొదటి రోజు 66వ నిరంకారీ సంత్ సమాగం ఢిల్లీ 23-11-2012 - దాట్ల విజయకుమారి....30
4. బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం రెండవ రోజు 66వ నిరంకారీ సంత్ సమాగం ఢిల్లీ 24-11-2013 -దాట్ల విజయకుమారి .....33
5. బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం మూడవ రోజు 66వ నిరంకారి సంత్ సమాగం ఢిల్లీ 25-11-2013 -దాట్ల విజయకుమారి ......34



రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

# మానవత్వపు విలువలు మరియు ఏకత్వ సంగమం

'సంత్ సమాగం హరి కథ తులసీ దుర్లభ ఆనందం' 66వ నిరంకారీ సంత్ సమాగం 23, 24, 25 నవంబర్ 2013 బురాడీ రోడ్, నిరంకారీ చౌక్ ఢిల్లీలో సత్యసామ్రాట్ సద్గురువు బాబా హరదేవ సింగ్ జీ వమహారాజుగారి పాపన సాన్నిధ్యంలో ఉత్సాహము ఉల్లాసముతో సంతోషంగా జరుపబడింది. ఈ సమాగంలో విశ్వంలోని నలుమూలల నుంచి విభిన్న నమ్మకస్తులు ఆచరణ గలవారు, సిద్ధాంతాలవారు సాంప్రదాయకులు, మతస్థులు, భాషలవారు సభ్యత సంస్కారులు సద్గుబాబా హరదేవ సింగ్ జీ మహారాజు గారి సన్నిదికి చేరి మానవత్వ మనుగడని సుదృఢ పరిచే సంకల్పంతో సమావేశమయ్యారు.

సంత్ సవమాగం మానవులకు సరైన దిశనుచూపిస్తుది. దాని ప్రభావం వలన ముందుకు సాగుతున్న ఒక్కొక్క అడుగు మానవులను గమ్యానికి చేర్చుతుంది. జవన శైలి సక్రమంగా వున్న ఎడల ప్రభుప్రేమికులలో ఐకమత్యము,ప్రేమ పెంపొందుతుంది. దయ, కరుణ, నమ్రత, సహనము, సమదృష్టి, సద్భావము మొదలగు గుణములు ఆవిర్భవిస్తాయి. భగవత్ప్రేమికులు జాతివాదము, భాషా వాదము, సంప్రదాయ వాదము, నలుపు తెలపు వర్ణవాదము, ధనిక పేద భేదం లేకుండ సత్యప్రభువుని ఆధారం చేసుకొని సమైక్యంగా జీవిస్తూ వుంటారు. నిరంకారప్రభునిచేత నిర్మితమైన ప్రకృతి సర్వుల అవసరాలని తీర్చుతుంది. ఇది ఒక ప్రత్యేకమైన వ్యక్తి కొరకు కాదు.

నిరంకారీ సంత్ సమాగం మానవధర్మాన్ని నేర్పే మానవత్వపు పాఠశాల. మానవ ధర్మమే మానవులను మానవులతో కలుపుతూ మానవ ఏకత్వాన్ని స్థిరపరుస్తుంది. దీని వలన మానవజీవన నైతిక భౌతిక మరియు ఆధ్యాత్మిక వికాసాన్ని పరిపుష్టం చేస్తుంది. యదార్థంగా దాన్నే ధర్మం అంటారు. ధర్మచర్చకన్న మిన్న ఆచరణ విషయం, అందుచేత ధర్మమున్నచోట శాంతి నెలకొనివుంటుంది. ఇది ఆధ్యాత్మిక సిద్ధాంతము. ధర్మమే మానవుడిని ఏకత్వసూత్రంలో కట్టివేస్తుంది.

సంత్ సమాగపు ఉద్దేశ్యం మానవజీవితంలో ఆధ్యాత్మిక పరివర్తనం కల్గటం. అతని ఆచరణ, వాక్కు, భాష, సంస్కారము మరియు మానవత్వపుకర్మలు బ్రహ్మజ్ఞానాన్ని అనురించి వుండాలి. నేడు లోకాన్ని మార్చాలని చాలామంది కోరుతున్నారు. తనకు తాను మారాలని సంతు మహాపురుషులు యోచిస్తున్నారు.

నిరంకానీ భక్తజనులు బ్రహ్మజ్ఞానాన్ని ఆచరణలో వుంచుతు యితరులకు సత్యసందేశం ఇస్తున్నారు. నిరంకారీ సంత్ సమాగంలో సంతు మహాపురుషుల సంఖ్య దిన దినము వృద్ధి అవుతుంది. దీని ధ్యేయం ఎక్కువ సంఖ్యని ప్రదర్శించే మూల ఉద్దేశ్యం. మానవుడు సత్యనిరంకార ప్రభువుని తనజీవితానికి ఆధారం చేసుకోవాలి. సకల ప్రపంచ పరివారాన్ని తన పరివారంగా భావించాలి. సకల ప్రాణులలో తన రూపంగాంచాలి. అందరితో ప్రేమ, నమ్రత, దయ, కరుణతో వ్యవహరించాలి.

సంత్ సమాగం విశ్వం యొక్క సభ్యత మరియు సంస్కారముల సంగమ స్థలము. నేడు మానవుడు భౌతిక వస్తుప్రాప్తికై పరుగెత్తుతూ మానవత్వము యొక్క పునాదినే మరచాడు. సద్గురువు మానవత్వపు మూలాన్ని సుదృఢపరుస్తున్నారు. విభిన్న సభ్యత – సంస్కృతి, జాతి మతము రూపాలైన ఒక్కొక్క పువ్వుని ఏరి సుందరపుష్పమాలగా కూర్చి వాటి సుంగధాలైన శాంతి, ఏకత్వము, సోదరత్వముతో విశ్వాన్నంతా పరిమళభరితంగా చేస్తున్నారు. దీని నిర్మాణము సద్గురువు వారి కృప మరియు తపన త్యాగంతో తీర్చిదిద్దుతున్నారు.

సమాగంలో లక్షలకొలది శిరస్సులు సద్గురుబాబాగారి పావన చరణాలలో వంచుతున్నారు. ఇటువంటి అనంతమైన ప్రగాఢప్రేమని పొందడానికై ఉవ్విళ్ళూరుతారు. సంతుసమాగం మానవులను సాటి మానవులతో కలిపే సాధనం. అక్కడ సద్భావాలు, సద్గుణాల పరిమళమే తప్ప దుర్భావాలు, దుర్గంధం వుండనే వుండవు.

సద్గురువు యొక్క కరకమలముల ద్వారా సృష్టించబడిన ఈ మహాయజ్ఞంలో తనువు మనసు ధనం చేత చేయబడిన సేవలు మన జీవితంలో సుఖము, సమృద్ధి కలిగిస్తాయి. వ్యక్తి యొక్క దుఃఖాన్ని పంచుకుంటే తగ్గిపోతుంది. సుఖాన్ని పంచగలిగితే వృద్ధి అవుతుంది.

**– కె. గోపాలకృష్ణ**

# శ్రీ గురువచనామృతం

– సద్గురు నిరంకారీ బాబాజీ

29 సెప్టెంబర్ 2013న (ఆదివారము) గ్రౌండ్ నంబర్ 8 నిరంకారీ చౌక్, ఢిల్లీలో ఏర్పాటుచేయబడిన సత్‌సంగసభలో ఉపస్థితులైయున్న శ్రద్ధాళు భక్తులకు సంబోధిస్తూ సద్గురువు బాబాహరదేవ సింగ్‌జీ మహారాజు ఈ విధంగా ప్రవచించారు.

సాధుసజ్జనులారా, ప్రేమతో అనండి ధన్‌నిరంకార్‌జీ

సాధుజనులారా, మహాపురుషులు వారిగీతాలు, కవిత్వాలు, వ్యాఖ్యానం ద్వారా తమభావాలని ప్రకటించారు. భక్తిపరమైన జీవితం కొనసాగించాలని, గురు బోధ అనే బాటలో నడవాలని మరియు ఈ సత్యసందేశంతోని కలిసివుండాలని స్ఫూర్తియిచ్చారు. భక్తులు మహాపురుషులు సదా ఈ భావాలతో యుంటూ ఈ జీవన యాత్ర సాగించారు. వాటినే పదముల ద్వారా కర్మల చేత వ్యక్తపరచారు. మాటలకు పలుకుల విలువవుంటుంది. వాటికితోడుగా కర్మలు వుంటే మహత్తరంగా వుంటుంది. భక్తులు పలికే పలుకులు. ఆచరణతో వుంటూ వ్యక్తం చేస్తారు. మనోవాక్కాయ కర్మలందు త్రికర్మ శుద్ధిగా వుంటూ భక్తులు జీవన యాత్ర సాగించే యత్నంలో వుంటారు.

మహాపురుషులు సంతులు సర్వదా వారి దృష్టి ఉద్దేశ్యము జీవనసాఫల్యం కొరకు,ఆత్మోద్ధరణ కొరకు యుగయుగాల నుంచి నియమాలననుసరించే



జీవించారు. జీవతలక్ష్యం ప్రాపంచిక వస్తు ప్రాప్తికొరకు కాదు. సాధారణంగా మనం యీ మానవుడు లక్ష్యం సాధించాడని అగ్రసరుడైయ్యాడు అంటాము. లోకదృష్టిలో భౌతిక వస్తుప్రాప్తి కలుగొచ్చు, కలుగకపోవచ్చు.కాని మహాపురుషులు సంతుజనులు వారి జీవితాన్ని సఫలం చేసుకొని ప్రకాశాన్ని పొంది. అత్యత్తము సంపదపొంది ఆనందిస్తున్నారు. భౌతిక విజయం కలుగక పోతే జీవితాన్నికి విలువేలేదని మనము సాధారణముగా చెపుతాము. ఆ అసఫలతలో నిరాశతో జీవితానికి



విలువలేదని చెపుతాము. మహాపురుషులు, సంతులు యుగయుగాల నుంచి విజయము. అపజయము పొందుట జీవితానికి కొలతబద్ద కాదని నిరూపించారు. వారునమ్మేది ఈ సత్యపరమాత్మ ఈశ్వరుడు నిరాకారునితో అనుసందానమై. ఇతని అనన్య భక్తి చేస్తూ భౌతిక లోటుపాటులను భరిస్తూ Spiritually (ఆధ్యాత్మిక రూపంగా మీరు కొద్ది సేపు ముందు విన్నటుల సంసారపు వస్తువుల strengthening (బలపరచడం) కొరకు ఎంతో మనసుపెట్టి, ఎంతో కృషిచేసి, ఎంతో ప్రయాసపడితే అదే స్థానంలో ఇటువంటి Spiritually Strengthen (ఆధ్యాత్మిక దృడత్వము)లో ధ్యానము మరియు ఏకాగ్రతవుంటే మానజీవితయానము సజంగా, సరళంగా వుంటుంది. భౌతిక లబ్ధికలిగి యున్నను Spirituality (ఆధ్యాత్మికత) దృడంగా లేనిచో, వున్న వారివద్దకే ఎంత సుఖము, శాంతి అనుభవిస్తున్నారో అడిగి తెలుసుకోండి, సంపాదనలు ప్రాప్తం అయ్యాయి. ఆధ్యాత్మికత లోపంవల్ల సుఖము గూడా సుఖం ఇవ్వటం లేదు. మరోపక్షం ఆధ్యాత్మికం దృడంగా వుంటే దుఃఖం కలిగించలేదు. లేమిగూడా లోటు అని పించదు. యుగాలతరబడి, ఈ సందేశాన్ని జాగృతిని మహాపురుషులు సంతుజనులు జాగృత పరచారు యిచ్చారు. జీవించేవిధానం తెలిపారు. జీవన సాఫల్యం తెలిపారు. జగతిలోకి రావటం సార్థకం అన్నారు. ఒక్కోక్షణం ఫలించింది. ఆధ్యాత్మిక జీవితంతో ధన్యమైంది. యుగాల నుంచి మహాపురుషులు సంతులు యిచ్చిన వాణి మరియు సందేశం యీ రోజు గూడా ప్రసాదించబడుతుంది దీన్నే పురుద్ఘాటింపబడుతుంది. ఒకచోట ఆ మహాపురుషలపలుకు ఉన్నదున్నట్లు, ధర్మగ్రంథాలలో వర్ణించబడినట్లు ఆవిధంగానే వాడుకలోకి నేడు సరళ సహజ భాషలో ఉపయోగిస్తూ ప్రయోగాత్మక ఉదాహరణద్వారా ( Practicle Examples) వర్తమానంలో జీవిస్తూ, ఆధునికతను అనుసరిస్తూ Practicle (ప్రయోగాత్మకం) మనం మహాపురుషులు వాక్కులను పదాలనువాడకున్నను అదే అర్థంతో వింటున్నాము. రోజంతా నేటి భాషలో దాన్ని యీ విధంగా వ్యక్తపరచబడింది. చూస్తున్నాము గూడా డెన్వర్, వాషింగ్‌టన్ యాత్రచేస్తున్నపుడుOpening

Ceremony (శుభారంభ ఉత్సవము) సందర్భమున అన్యసాధనములు నుంచి అహ్వానితులైన ఎందరో సమీపానికి చేరిన వారు ప్రతిఒక్కరు జిహ్వాతో Yes we enjoyed this congregation, the message was so simple but at the same time it was so strong (సంత్ సంగంలో ఆనందించాము. సందేశము చాలా సరళము. కాని దానితో పాటు అది చాలా దృడమైనది.)

**సామాజిక దృష్టితో చూస్తే హిందుస్థాన్‌లో గూడా ఎంతో పతనావస్థలో వున్నట్లు కనపడుతుంది. నవయువకులు సిగరెట్లు, మదిరాపానమే కాక మాదవద్రవ్యాలు, ఔషదాలు సేవిస్తూ తమ కుటుంబము ఎంతనష్టపోతుందో ఆలోచించరు. మత్తు నుంచి దూరంగా వుంటేనే లాభం కలుగుతుంది. అలా నడుచుకుంటేనే పరివారంలో వయోధికలను, గౌరవించగలుగుతాము.**

సందేశము సాధారణము మరియు చాలా సులభము. కాని (ఇది చాలా ప్రభావం చూపేది) అర్థం తనకు తాను చాలా గట్టిగా వుంటు మహత్తరంగా వుంది.నేడు దీని అవశ్యకతచాలా వున్నది. నేడు లోకంలోని మనుషులకు ఇదిచాల అవశ్యకము. అందుచేతనే massage wa simple and also said in simple words. The words and the massage was simple but actually it was very strong because of the words and message. words may be simple but masses were very strong although conveyed in simple words.

సందేశము సాధరణంగా వుంది. సాధారణ పదములలో యివ్వబడింది. కాని ఇది చాలా దృఢమైంది. కారణం సందేశం వుండటం వలన. పదాలు సామాన్యమైనవి కాని దృఢమైన సందేశం య్యబడిందని జనులకనిపించింది. మనం భారత్‌దేశంలో వుంటున్నామని, చాలా పూజులుచేస్తున్నామని, జప – తపాలు స్నానాలు అవుతాయని కాదు, మరియు వారిని గురించి చెపుతారు. వారు ధనాఢ్యులు (భౌతిక వాదులు) వారి భావాలు డాలర్ బేస్ (డాలర్లపై (ఆధారపడివారు) పౌండ్ బేస్ (పౌండ్లపై ఆధారపడువారు) దాసుడు



వారిని గురించి చెప్పి నపుడు భారతదేశంలో వుండేవారు. మాయకులోబడరా? ఎవరిపై లేదు? ఆదేశాలలో వుండే కూడా harmony (సద్భావన)తో వుండాలని అనుభవంతో తెలుసుకుంటున్నారు. అంటువంటి peaceful co - existence and human values (శాంతి పూర్వక సహ అస్థిత్వము మరియు మానవత్వ విలువలు) అవసరం. మానవుని ఆధ్యాత్మికత సన్నగిల్లుటవలన ఆదేశాలలో, లోకంలో చూడటం జరుగుతుంది. ఒకవేళ Spirituality (ఆధ్యాత్మికత్వం) దృఢంగా వుంటే అటువంటి సంస్కారములు వుండేవి. అలాంటి

సంస్కారాలు వున్న ఎడల మానవునిపతనావస్థవుండేది కాదు. ఈ దుర్దశ వుండేదికాదు. ఈ అలజడి వుండేది కాదు. ఇట్టి దుశ్యర్యలు వుండేవికావు. ఈ దారిలో మానవుడు నడుస్తున్నాడు. జనులు యీ విధంగా కలతచెందుతున్నారు. వారు దీన్ని తెలుసుకుంటే మనిషి యిలా ప్రవర్తించితే ఆధ్యాత్మికత సన్నిగిల్లితే, మానిషి గూడా నిర్వీర్యుడౌతాడు. మానవుని పరిపుష్టత Spiritual strengthen (ఆధ్యాత్మిక దృఢత్వం) వలనే వుంటుంది. ఈ మనిషి ఈ విధంగా బలహీనుడైతే, శరీరం, సమాజం బలహీనమౌతుంది. నడవటం కష్టమౌతుంది. మన ఆలోచన భావాలు, విలువలలో బలహీనత వుంటే అదే మన ఎదుట గడ్డుసమస్యగా ఎదురౌతుంది. మహాపురుషులు సంతుజనులు నిరంతరంగా మానవులకు ఈ సందేశాన్ని యిస్తున్నారు. మానవులు మేలు ఇందులోనే నిహితమైయున్నది.

మానవులు ఈ మార్గం పైనే నడుస్తూ వుండాలి. మానవుడు ఈ విధంగా చెడువైపు నడుస్తున్నప్పుడు. ఈ యాత్ర వున్నంతవకు మహాపురుషులతో చర్చిస్తూన్నపుడు దాతా (భగవంతుడు) దాతాని ప్రార్థిస్తున్నప్పుడు, కోరుకునేటప్పుడు దాతా, దాతా అంటుంటారు. నేడు దాతా ఒకడాటా రూపంగా అయింది. అందరు నాడాటా లేదని చర్చించుకుంటున్నారు. నా ఇంటర్‌నెట్‌పని చెయ్యటం లేదు. నా what apps (హ్వాటప్స్) పనిచెయ్యటం లేదు నాది అంతా (standstil) అయిపోంది. డాటా డాటా అంటూన్నారు. సమయానుకూలంగా మహాపురుషులు సంతులు సరళపదాలలో చెపుతున్నారు. మహాపురుషులుసమయానుకూలంగా చెప్పిన వాణి విని ఈ రోజు కబీరు వుంటే తన వాణిని వినిపించేవాడని వాసుని భావన

స్మరణ తీరు యిలా వుండాలి. మోబైల్ పై మనసు వున్నట్లు మోబైల్ స్క్రీన్ వైపున మన ధ్యానం



వుంటుంది. స్మరణ వైపు గూడా మన ధ్యానాన్ని వుంచాలి. కొంచెంసేపు తరువాత మనం స్క్రీన్‌ను ఏదైనా మేసేజ్ వచ్చిందేమోనని మన ధ్యానం అటేవుంటుంది. కబీరు గూడా ఆ సమయంలో మనం లైకికవస్తువులపై ఎంతో మక్కువ పెంచుకుంటామో అంతకన్న అధికంగా పరమార్థాన్ని పెంచుకోవటానికి ఆసక్తి చూపాలి అన్నాడు. అంత కన్న దృడత్వంపెచుకోవాలి. తాత్పర్యం సంతు మహాపురుషులు ఏరూపంగా నైన యిచ్చిన సందేశం వూహాజనిత విషయాలపై కాదు. వూహ కల్గించి వెడలపోయింది. దాని drawing (చిత్రాకారం) చేసారు. వూహించారు. కొంత observe (చూడబడింది) చేసారు. జీవితంలోకి తెచ్చారు. దాన్ని బ్రష్‌తో కెమారాతో ఇంకొక శబ్దాన్ని ఆధారం చేసుకొని Poetry (కవిత్వము)తో దాన్ని వ్యక్తం చేశారు.

మహాపురుషులు జీవితంలో ఉపయోగపడే విషయం నిరూపించి తీర్పుయిచ్చారు. సంరక్షించారు. వారు స్వయంగా జీవించి, ప్రతికోణం పరికించి సారము పంచారు. మానవులు ఏయుగమలో జన్మించినను జీవితానందం పొందుటకు, జీవితాన్ని ఉద్ధరించుకొనుటకు, ఆత్మోద్ధరణకు యీ పద్ధతిని అవలంబించాలని అభిప్రాయపడ్డారు. ఈ సంబంధం కలపాలి. దీనిపై ప్రాముఖ్యత నివ్వాలి. ఇది తప్ప వేరే గత్యంతరం లేదు అన్నారు. వారు ఎవరైనా కావచ్చు. ఏ గృహములోనైనా జన్మించవచ్చు. లౌకికదృష్టిలో ఎంతో సంపన్నులైనా కావచ్చు, ఎంతో యోగ్యతకలిగుండొచ్చు, అదేం గొప్పకాదు. మహాపురుషులు, సంతులు, ఈ రోజు గూడా గీతాలు, కవిత్వాలు, వ్యాఖ్యానాలు ద్వారా ఈ వైపు మన ధ్యానాన్ని మరలించారు. ఆంగ్లవాక్యాలు yes, these need constant hammering (అవును, దీనికై వరసగా దిగగొట్టటం అవసరం)కబీరు చెప్పినటుల, మేకును భూమిలోపలికి సుత్తెతో దిగగొట్టినటుల



Constant hammering (నిరంతర దెబ్బ) లేనిచో వదులవుతుంది, మనం సత్యాన్ని, భక్తిని, మరియు సత్కర్మలను Seriously (గంభీరంగా) తీసుకుంటేనే నిజంగా మనం కృత్యుకృత్యులం అవుతాము.

ఈ విషయంలో విజయం పొందుతాము అందుచేత దీన్ని చాలా నిశితంగా (గంభీరంగా) స్వీకరించాలి. ఏ విషయాలైతే మనకు మరియు ఇతరులకు మేలుకలిగించే విషయాలు, సాధనాలు, మలుపులపై ప్రాముఖ్యతనివ్వాలో అప్పుడు మన జీవితం సార్థకం అవుతుంది. ఇతరులకు శుభప్రదం అవుతుంది.

మహాపురుషులు ప్రతియుగములో ప్రతి సమయము ఏదో ఒక రూపంలో వచ్చారు మనం కృతయుగంలో వచ్చినట్లు చదువుతుంటాము. వేదాలరచన వేల సంవత్సరాల ముందే అయిందని ఆ సమయంలో మాయా ప్రభావం ఎక్కువగా వుండేదని చర్చించారు, వైర విరోధాలు వుండేవి అని చర్చించారు. ఆ సమయాన మానవుని స్వభావంలో అలాంటి వైపరీత్యాలు అప్పుడు గూడా, చర్చించారు. నేటినుంచి యుగాలకు ముందు మహాపురుషులు కొన్ని విషయాలు చెప్పారు. మానవుల స్వభావం అప్పుడు అలా వుండటం వలన సందేశం ఇవ్వటంజరిగింది. నేడు గూడా దాని అవసరమున్నది. వాక్కులు, వాక్కులనే గ్రహించగూడదు. వాక్కులు కేవలం శ్రవణానందం వరకే వుండకూడదు. దీన్ని అమూల్యమైన రత్న సంపదగా గుర్తు ఎరగాలి. వీటిని. విని ఆనందిస్తున్నాము. వీటిని వర్ణిస్తూ ఆనందిస్తున్నాము. నిజంగా వీటిని అనుకరిస్తే నడుస్తూ తిరుగుతూ ఈ బాధ్యతలన్నీ నెరవేరుస్తూ మనము దాని వలన పూర్ణ ఆనంద పొందవచ్చు.

దాసుడు అధికంగా ప్రసంగించకుండా ప్రార్థన చేస్తాడు. భగవంతుడు అనుగ్రహించుగాకా, అందరికి ఇటువంటి శక్తి, అటువంటి సామర్థ్యం ప్రసాదించుగాకా. ఏవయస్సులో గడుపుతున్నను వారు ఎక్కడైనను నివసిస్తున్నను ప్రతి ఒక్కరికి ఈ భావాలు లభించుగాకా. వారి హృదయంలో నెలకొనుగాకా. ఇటివంటి భావాలు చిరుప్రాయం వారిలో చూడటం జరుగుతుంది. వారుకూడా వారి వయసులో సేవస్మరణ సత్‌సాంగత్యములో పాల్గొంటు దీనికి ప్రాముఖ్యతనిస్తున్నారు. వారికి పెద్దలు గూడా యీవైపు ప్రేరణ యిస్తున్నారు. ఇటువంటి తదేకత చిరుప్రాయంలో చూడటం జరుగుతుంది. ఇక్కడ మరియు సుదూరదేశాలలో చూడటం జరుగుతుంది. బాలురు అర్థరాత్రి వరకు భవనాలలో వెనువెంట తచ్చాడు తుంటారు. గీతాలు పాడుతారు ఉదయం పాఠశాలకు వెళ్ళరాఅని అడిగితే తప్పకుండా వెళ్ళాలి. భవనం నుంచే అని అంటారు. బాబాజీ గదిలోకి వెళ్ళితేనే మేము ఇండ్లకి వెళతామని అంటారు అక్కడ గూడా సత్‌సంగం చేస్తారు. బాల సాంగత్యాలు జరుగుతాయి. సేవాదళరూపంలో గూడా ఈ విధంగా ఇచ్చట కూడా చిన్న చిన్నపిల్లలు బాల సాంగత్యంచేస్తుండటం మీరు చూస్తారు బాల సేవాదళం గూడా వుంటుంది. గతంలో బాల సేవాదళం కవాతు చూసారు. ఈ విధంగా సేవాదళయువకుల గురించి చెప్పదలచితే వారు సేవాదళరూపంలో గూడా బాల సేవాదళము వుంటుంది. గతంలో మీరు బాలల సేవాదళాన్ని

చూసారు ఈ విధంగా యువకుల గురించిగాని, యిచ్చటి నవయువకులు యిచ్చట మరియు అచ్చటకూడా పూర్ణంగా (అనుభూతి) చేసుకున్నారు. వారిలో ఈ awarness (జాగృతి) సంపూర్ణంగా కలిగింది. మన యవ్వన దశని ఏదిశకు మరల్చాలి. మనం ఈ శక్తులను ఏవిధంగా ఉపయోగించాలి. ఏ విధంగా modern (ఆధునిక) జీవనం కొనసాగిస్తున్నారు. వారి సమక్షంలోనేటి సమయానుసారంగా మనం మన విషయాన్ని scientifically (వైజ్ఞానిక దృష్టితో) మరియు logics (తర్కము)తో విపులపరచాలి. ఈ విధంగా మనం అధిక వయుస్కులం, ఏదైతే career (కేరియర్) ఎవరైతే దేన్నైతే adopt (అవలంభించి) వున్నారో మన offices (కార్యాలయాలు)లలో corporateoffices (కార్పోరేట్ కార్యాలయాలు)లలో వేరే రూపంలో College going (కాలేజ్ వేళ్ళేవారు) University going (విశ్వవిద్యాలయాలనికి వెళ్ళేవారు, మనం ఆ లెవెల్, పైన ఆ విధంగా Wave length (తరంగ పొడగు)గా చేయబడుతుంది. దానితో Convince (విశదపరచటం) చేయటం సులభతరమౌతుంది. ఆ Method (పద్ధతి)ని అవలంభించి మనం గూడా మిషను యొక్క సందేశాన్ని ముమ్ముందుకు చేరవేయాలి. యువతలో యీ ఉత్సాహం ఇక్కడ గూడ చూడటం జరిగింది. ఆ దేశాలలో కూడా చూడగలుగుతున్నాము. దీనికితోడు దాసుడు చెప్పదలచుకున్నది. చైతన్యంగా వుండాలి. సామాజిక దృష్టితో చూస్తే ఇక్కడ ఎంతో పతనావస్థని చూస్తున్నాము భారత్‌లో గూడా దీని ప్రభావం తిలకించుచున్నాము మొదటకొన్ని సిగరెట్లు తాగటం మరియు మదిరపానం వరకు యువకులు పరిమితంగా వుండేవాడు. మరి ఇప్పుడు drugs (మాదక ద్రవ్యములు) వైపు ఎంతో ఎక్కువగా వృద్ధి అవుతూవుంది. వారికి మరియు పరివార జీవితానికి ఎంత నష్టం కలుగుతుందని ఆలోచించుట లేదు అందువల్ల జాగ్రత్త వహించాలి. అలా ప్రేరేపించేవారు ఒక Allurements (ప్రలోభాలు softly (కోమలంగా) వారు అటువైపు ప్రేరేపిస్తారు. మంచి మాటలు చెప్పి ఆవైపు తీసుకెళతారు. ఇలాచెవుతారు just for onestrive (ఒక్కసారిమాత్రవే) అని చెప్తూ ఆ Chain (శృంఖలం) ప్రారంభం అవుతుంది. మొదటి అడుగు వేయకుండా దృఢంగా వుంటూ మత్తు మందులకు దూరంగా వుండాలి. మనం రక్షించుకోవాలి. వాటి నుంచి రక్షణ మన సంపాదనలో పొదుపు వుంటుంది. ఈ విధంగా సామాజిక దృష్టిలో మనం ముందంజ వేయగలం. పరివారాన్ని పెద్దలకు ఉచిత సత్కారం చేయగలగుతాము మరియు వారి నుంచి respect (గౌరవము) మనం సొంతం చేసుకోగలుగుతాము.

ఆధ్యాత్మికత్వం విషయలో సామాజికంగా దృఢంగా ఎదుగుతూ దానితో బాటు Spirituality (ఆధ్యాత్మికత్వం) గా మనం పుష్టిగా వుండాలి. ప్రతి విషయం strong శక్తివంతగా రూపొందిస్తూ వుండాలి. ఈ ప్రకారంగా మహా పురుషులు వ్యక్త పరచిన భావాలను, దానుడు గూడా దాన్నే పునరుద్ఘాటిస్తున్నాడు. ఈ పలుకులతో దాసుడు మీ నుంచి అనుమతి కోరుతున్నాడు.

సాధుసజ్జనులారా, ధన్ నిరంకార్

**అనువాదం కె. గోపాలకృష్ణ**

## భక్తి గీతం భావం

– కోనేటి సూర్యవతి – కాకినాడ

1. కర్మ జీవినీ నేను ధన్యజీవిని
కర్మ జీవి, దన్యజీవిగ ఎలా మారెను
సద్గురు, దయవలన మారగలిగెను ॥కర్మ॥

2. ఏ పూర్వ పుణ్యమో గురువు దొరికెను
సద్గురువు దొరికెను
ఈ జన్మ బంధాలు తొలగిపోయెను ॥కర్మ॥

3. అజ్ఞానపు చికటిని పారద్రొలెను
నిరంకారుని, జ్ఞానజ్యోతి ప్రసాదించెను ॥ కర్మ॥

4. అక్షర పరమాత్మయె, ఆది దైవము
ఆనంద నిలయమె గురువు సన్నిధి ॥కర్మ॥

5. ఎన్నెన్నో జన్మాలు ఎత్తియుంటిని
ఈ నాటికి నిరంకారుడు, కరుణించెనురా ॥కర్మ॥

## సేవకుడు

–సుబ్రహ్మణ్యం లలిత, విశాఖపట్నం

ఇబ్రహీమ్ ఇంకా ఫకీరుగా మారకముందు బాల్ఖను రాజ్యానికి సామ్రాట్టుగా ఉన్నప్పటి సంగతి. అతడు ఒకసారి ఒక బానిసను ఖరీదు చేసి అతణ్నినీవేం తినాలనుకుంటున్నావు అని అడిగాడు.

బానిస మీరేమి పెడితే, అదే తింటాను అన్నాడు. ఏం కట్టుకుంటావు అని అడిగారు ఇబ్రహీమ్ గారు మీరేమి ఇస్తే అదే అని చెప్పాడు బానిస ఏం చేయాలనుకుంటున్నావు

మీరేమి చేయమంటే అదే చేస్తాను

ఇబ్రహీమ్ వీడేం బానిసరా బాబు అనుకొని, కోపంగా అయితే ఏమిటి నీ ఉద్దేశం అని అడిగారు.

అప్పుడా బానిస నా ప్రభూ! బానిస, వాడికి ఉద్దేశ్యం కూడానా?బానిస అతగాడికి కోరిక కూడానా? అన్నాడు.

అప్పుడు ఇబ్రహీమ్ అతడికి తలవంచి ప్రణామం చేసి నీవు ఈ రోజు నాకు ఒక పాఠం నేర్పించావు. సేవకుడు అలాగే ఉండాలి. అతడు యజమానికి బానిస. యజమానే అతడికి జన్మనిచ్చాడు. ఇంక అతనికి వేరే కోరిక ఏమిటి. ఆ భగవంతుడు ఏమి చేయిస్తే అదే సరైనది. ఏది పెడితే అదే సరైనది. ఏది కట్టుకోడానికి ఇస్తే అదే సరైనది మనలను ఆయన ఎక్కడ ఉంచితే అదే సరైనది. మనిషి ఇలాగే జీవించాలని అన్నారు. **– ఇబ్రహీమ్.**

# వెంటవచ్చు ధనము

-శ్రీ లక్ష్మీ,కోలమూరు

సాధుమహాపురుషుల్లారా!

దృష్టానానా చారుదేశాస్తతఃకిం

పుష్టాశ్చేష్టా బంధువర్గాస్తతౌకిమ్

నష్టం దారి ద్ర్యాది దుఃఖం తతఃకిం

యేనస్వాత్మానైవ సాక్షాత్కృతో భూత్

తాత్పర్యము: ఒకడు మనోహరములగు పెక్కు దేశములను వీక్షించినాడు. ఇష్టులగు బంధువర్గములను పోషించినాడు. దారిద్ర్యమును నశింపజేసికొని అట్టి మనుజుడు మేరుపర్వతము అంతటి ధనరాశిని సముపార్జించెను. ఇన్ని విధముల పురోగమించినప్పటికిని అతడు సద్గురువును ఆశ్రయిచక ఆత్మ సాక్షాత్కారముబడయలేదు. సాధు మహాపుషుల్లారా అట్టి మనుజుడు అమూల్య మానవజన్మను బడచి ఏమి లాభము. జన్మమృత్యు జరావ్యాధి దుఃఖములను అతడు తప్పించు కొనగలిగెనా మానవ, మానవ అని మహాత్ములు ప్రశ్నించుచున్నారు. జన్మలు ఎత్తడం మానవ అని ప్రశ్నించుచున్నారు. అమూల్యమగు మానవజన్మని పొంది సద్గురువగు హరదేవ్ సింగ్ మహారాజ్‌గారి పాదపద్మములను ఆశ్రయించి బ్రహ్మ జ్ఞానం పొందిసేవ, స్మరణ, సంత్‌సాంగత్య అనేడి దైవసంపద కలిగి ప్రతి మానవుడు తరించవలెను.

సాధుమహాపురుషుల్లారా మన వెంట వచ్చు ధనము ఇదే.

పూర్వము ఒకానొక రాజ్యమును పరిపాలించుచున్న రాజునకు ప్రాణసన్నిహితుడైన ఒక మంత్రి కలడు. ఆ మంత్రి వర్యుడు అన్ని రాజ్యకార్యములందు రాజుగారికి చేదోడు వాదోడుగా సహకరించుచు, దేశ ప్రజలకు శత్రుబాధ ఏమాత్రము సంబవిచకుండ చాకచక్యముగ వ్యవహరించుచుండెను. మంత్రిశేఖరుడు రాజునకు అత్యంత సన్నిహితముగ ఉండుట ఆరాజసభలో ఒక ఉన్నతాధికారికి గిట్టలేదు. అందువలన అతడు మంత్రి యెడల ఈర్ష్యాద్వేషములు పెంచుకొనెను. ఒకనాడు అధికారి రాజుగారిని ఏకాంతముగా తెలుసుకొని మంత్రిపై లేనిపోని నిందలు నేరాలోపనలు చేయనారంభించెను.కాని మంత్రి యొక్క సచ్చీలము, ప్రజ్ఞరాజుగారికి బాగుగ తెలిసియుండెను. ఆ అధికారికి గుణపాఠము నేర్పవలెనని మరియు అతని తెలివితేటలు పరీక్షంపదలంచి రాజు అతనికి ఒక సమస్యను ఇచ్చి దానిని పరిష్కరింపుమనెను. అప్పుడు రాజు నీవు ఈ 1000 రూపాయలు తీసుకొని వాటిని వినియోగపరచి ఇహలోకమున రూ. 1000 రూపాయలును పరలోకమున రూ. 1000రూపాయలు నాకు చెందునట్లు గావింపవలెను. వారము దినములలో అట్లు చేయనిచోనిన్ను ఆస్థానము నుండి

తొలగించెదను అని అతనితో పలికెను.

అది అధికారికి క్లిష్టసమస్యగా తయారైనది మంత్రిగారిపై నిందారోపణలు చేసి అనవసరముగ కష్టములు కొనితెచ్చుకొంటిని. ఇప్పుడు నా పరిస్థితి కొరివితో తల గోకుకొని నష్టైనదికదా అనుకొని రాజుగారు ఒసంగిన సమస్యకు సమాధానము లభించక అతడు చింతించసాగెను ఆహారము సహించకుండెను 5 దినములకు అతడు కృశించిపోయెను. ఆమరునాడు అతడు స్వయముగ మంత్రిని సమీపించి జరిగిన సంగతిని అతనికి వివరించి తనను రక్షించమని వేడుకొనెను. దయార్ధ్రహృదయుడగు ఆమంత్రి అట్లేయని, ఆతడు రూ. 1000/- రూపాయలను గైకొని నగరములో ప్రవేశించెను.

మార్గములో ఒక ధనికుని గృహమందు వివాహ కార్యక్రమము జరుగుచుండెను. మంత్రి లోపలికి ప్రవేశించి ఆ ధనికునితో నూతనవధూవరులకు కానుకగ రాజుగారు ఈ వెయ్యి రూపాయలను బహుకరించి రమ్మని నన్నుపంపియున్నారు స్వీకరింపుడు అని పలికెను. అపుడా గృహస్థుడు ఎంతయో ఆనందించి, అందులకు ప్రతిగా రెట్టింపుపైకమును విశేషకానుకలను మంత్రిగారికి ఒసంగి రాజుగారికి అందజేయమనెను.

అటు పిమ్మట మంత్రి ప్రక్క గ్రామమునకు పోయి అచటగల బీద వారికి ఆధనికుడు ఇచ్చినపైకములో వెయ్యి రూపాయిలను ధానముచేసెను. పిదప మంత్రి, అధికారిని వెంటనిడుకొని రాజును సమీపించి ఇట్లనెను.

ఓరాజా! ఈ అధికారికి మీరు ఒసంగిన సమస్యను పరిష్కరించితిని. మొదట ధనికునకు ఇచ్చిన సొమ్ము మీకు ఇహములోనే తిరిగివచ్చినది. బీదలకు దానము చేసిన సొమ్ము పరలోకములో మీకు ఉపయోగపడును. మరియు మీరు కోరినట్లు1000/- రూపాయలు తీసుకొనుడు అని మంత్రి ఆపైకము రాజుగారికి తిరిగి ఇచ్చెను.

ఇది అంతయు చూచి అధికారికి కనువిప్పుకలిగెను. ఇక మీదట మంత్రిగారిపై అసూయను, ద్వేషభావమును విడనాడవలెను అని తలంచి అతడు మంత్రిగారిని రాజుగారిని తనను క్షమించమనెను. మంత్రి యొక్క మంచితనమునకు తెలివితేటలను మరియు అధికారి తన హృదయమును మార్చుకొని నందులకు రాజు ఎంతయో సంతోషించెను

నీతి: ఒకరిపై ఎన్నడును చాడీలను నిందలను మోపరాదు. ఒకరికి అపకారము చేయదలపెట్టిన తనకే ముప్పు వాటిల్లగలదు. ఈర్ష్య ద్వేషము,చాడీలు చెప్పుట మొదలగు దుష్టగుణములకు జనులు తమ హృదయమున అవకాశమివ్వరాదు. పరోపకారము, ప్రేమ దయ మున్నగు మహోన్నత ఆదర్శగుణములను అలవరుచుకొని మనుజుడు అత్యంత సుఖమును అనుభవించవలెను.

ధర్మకార్యములకు, పుణ్యకార్యములకు వినియోగించు ధనము పుణ్యఫలమును కలుగజేసి

జీవునకు ఇహలోక, పరలోకము లందు సహాయకారిగ ఉండును. అట్లు పరోపకారమునకై వినియోగించు ధనమే ఏల్లకాలము లందును జీవుని వెంటవచ్చు ధనము.

అట్టి పుణ్యధనమును ప్రతి మహాపురుషులు సంపాదించుకొని మన సద్గురుకృపకు పాత్రులు కావలని మనసా, వాచ, కర్మణా త్రికరణశుద్ధితో కోరుకుంటు ఈ దాసురాలికి ఆశక్తిని ప్రసాదించమని సాధుమహాపురుషుల చరణాల్లో వేడుకొంటు ధన్‌నిరంకార్

# ఆత్మ జాగృతి

– దాట్ల విజయకుమారి, ఏలూరుపాడు

ప్రతి మనిషి నిరంతరం ఆనందాన్నే కోరుకుంటాడు. ఏ మనిషీ దుఃఖాన్ని కోరుకోడు. అయితే తను ఆనందం పొందే క్రమంలో ఇతరులు దుఃఖానికి గురికాకుండా చూసుకోవటమే నిజమైన మానవత్వం. వాస్తవానికి ఇతరుల ఆనందానికి మనం కారణమైనప్పుడు మనకు లభించేదే నిజమైన ఆనందం ఉన్నదని అందరికి అనుభవంలోని విషయమే. మన వాక్కు, కర్మ, భావాల వల్ల ఇతరులకు దుఃఖాన్ని, విచారాన్ని కలిగించే విషయాలు ఏమైనా ఉన్నాయా అని సమీక్షించుకోవటమే నిజమైన వివేకం, అభ్యాసం ఉన్నాయిా అని సమీక్షించుకోవటమే నిజమైన వివేకం, అభ్యానం. నేను ఎందరి ఆనందానికి కారణమయ్యాను, ఎందరి దుఃఖానికి కారణమయ్యాను అని మనలో చర్చించుకుంటే కలిగేది నిజనమైన ఆత్మ జాగృతి అవుతుంది. అట్టి ఆత్మ జాగృతియే నిజమైన ఆత్మానందానుభూతిజ్ఞానం పొంది, జ్ఞాన ప్రచారంలో ఎంతో ఆనందాన్ని పొందగలం. అన్ని దానాల్లో జ్ఞాన దానం గొప్పది. బాబాజీ చెప్పినట్లు విద్య యొక్క ఏకైక లక్ష్యం ఆత్మబోధ.

ఆత్మతత్వం: అనేకత్వంలో ఉన్న ఏకత్వమే నేను. నేను అనే పదం బాహ్య శరీరానికి కాదు కేవలం ఆత్మకు మాత్రమే వర్తిస్తుంది. ఆత్మ అన్నా నేను అన్నా ఒకేటే.

There exists are innate unity in the explicit diversity we limit ourselves to superficial differences inside we are all the same. Yet we identity ourselves as different persons as we are carried away by external appearances so time education is to educate the soul

మనం తరచు భూతకాశం, చిత్తాకాశం, చిదాకాశం అనే పదాలు వింటుంటాం. భౌతికాకాశమునందు సూర్యుడు, చంద్రుడు నక్షత్రాలన్నీ ఇమిడి ఉన్నాయి. మన కంటికి కనిపించే భూతాకాశం ఎన్నో కోట్ల మైళ్ళ విస్తీర్ణము కలిగింది ఇంతటి విశాలమైన భూతాకాశ దృశ్యాలు యొక్క ప్రతిబింబం మన హృదయంలో అతి సూక్ష్మంగా కనిపిస్తుంది. దీనినీ చిత్తాకాశం అన్నారు. It relate to image formation in our mind. భౌతికంగా గోచరమియ్యేది భూతాకాశం మనసికంగా గోచరించేది చిత్తాకాశం.

ఆత్మ తత్వమే చిదాకాశం. భగవంతుడు సృష్టించిన సూర్య చంద్రులను నక్షత్రములను ప్రకాశింపచేసే మూలాధారమైన, అత్యన్నతమైన శక్తి ఒకటుంది. అదియే ఆత్మశక్తి. ఈ ఆత్మ శక్తికి రూపం లేదు. ఏవిధమైన మార్పు లేదు. అది నిర్గుణం నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్య శుద్ధ, బుద్ధ ముక్త నిర్మల స్వరూపం. ఇది శరీరం, మనసు, వాక్కుకి అతీతమైనది. అదే సచ్చిదానందం అదే మన నిజ స్వరూపం. చిదాకాశం అనగా ఆత్మ గురించి సైన్సు వివరించలేకపోయింది. వేదాంతం కొంతవరకు నిరూపిస్తుంది. ఇలాంటి చిదాకాశాన్ని దర్శించిన వాడే సద్గురువు; బ్రహ్మజ్ఞాని.

భూతాకాశం= The one you think you are= శరీరం

చిత్తాకాశం = The one others think you are = మనస్సు

చిదాకాశం = The one you really are = ఆత్మ

దైవము నిరాకార నిర్గుణ స్వరుపుడు: భగవంతునికి ప్రత్యేకమైన రూపము లేదు. ఆరాధన చేసేవారు ఏ ఆకారము కల్పిస్తే ఆ ఆకారములో కనిపిస్తాడు. నిజంగా అన్ని రూపాలు కల్పించుకున్నవే. ఒక రోజు రామకృష్ణ పరమహంస తనకు జగన్మాత సాక్షాత్కరించ లేదనే బాధతో గంగలో దూకి ప్రాణత్యాగం చేయటానికి వెళ్ళాడు. కాని నదిలో ఎంత దూరం వెళ్ళినా మోకాళ్ళలోతు నీళ్ళు మాత్రమే ఉన్నాయి. అప్పుడాయన తల్లీ జగన్మాతా నీవు నాకెందుకు కనిపించటం లేదు. నేను భరించలేను అని ప్రార్థించాడు.అప్పుడు నాయనా! నాకు ఒక రూపమంటూ ఉంటే కదా నీకు కనిపించేందుకు. నాకు ఎట్టి రూపమూ లేదు.నాకున్నది ఒక్క ఆత్మ రూపమే. కనుక ఆత్మ తత్వాన్ని నీవు స్మరించు అన్న మాటలు ఆయనకు వినిపించాయి. కనుక దివ్యత్వాన్ని దర్శించాలని మనం పట్టు పట్టరాదు. కనిపించే ఆకారాలన్నీ కదిలి పోయేవే చెదిరిపోయేవే, మాయమయేవే, మరుగున పడేవే కాని ఒకటి మాత్రం మన వెంట తోడునీడగా జంటగా ఉంటుంది అదియే ఆత్మతత్వం. భ్రమ, భ్రాంతి ఉన్నంత వరకు మనకు బ్రహ్మ చిక్కదు. బ్రహ్మ చిక్కితే మనకింక భ్రమలు ఉండవు. అందుకే బాబాజీ అంటారు, బ్రహ్మ ప్రాప్తి భ్రమ సమాప్తి అని మన దేహాభిమానాన్ని పోగొట్టుకొని, ఆత్మభావాన్ని పెంచుకోవాలి.

ఆత్మయొక్క వర్ణన:

నిత్యానందం పరమసుఖం కేవలం జ్ఞాన మూర్తింద్వందాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యం ఏకం నిత్యం విమలం అచలం సర్వధా సాక్షిభూతం

దైవానికి మనం ఏమి అర్పించాలి?:- మనకు ఎవరేమి సహాయం చేసినా దానిని మరచిపోకుండా వారికి నిరంతరం కృతజ్ఞులమై ఉంటాం. మనకు అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్యుడు చేసిన వైద్యానికి రుసం చెల్లించి కృతజ్ఞత తెలుపుతాం. మరియు మనకు ఎన్నో సౌకర్యాలను అడగకుండా ఉచితంగా అందిస్తున్న దైవానికి ఏ విధంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మనం భగవంతునికి అందించవలసిన దేమిటి?

అహంకారాన్ని త్యజించి మన హృదయాన్ని

భగవంతునికి అర్పించాలి. ఈ మాత్రం కృతజ్ఞతైనా చూపకపోతే మనం క్రూరమృగాలమై పోతున్నాం. మళ్ళీ ఎన్నో జన్మలు ఎత్తవలసి వస్తుంది. భగవంతునికి కృతజ్ఞతా పూర్వకంగా అంజలి ఘటించినపుపడు అన్నీ పరిహారమైపోతాయి.

భగవంతుడు సచ్చిదానంద స్వరూపుడు అదే రీతిగా మనం కూడా నిరంతరం ఆనందంగా ఉండాలి ఇతరులకు ఆనందాన్ని అందించాలి. ఇది సాధ్యమా? సాధ్యమే ఏవో కొన్ని బాధలు రావచ్చు, కష్టములు రావచ్చు. దుఃఖం కలగవచ్చు, అన్నీ కదలిపోయే మేఘాల వంటివి. వస్తాయి. పోతాయి. అంతేకాని శాశ్వతంగా నిలిచేవి కావు. కాబట్టి అటువంటి వాటికి ఏ మాత్రం విచారించకూడదు. దృఢమైన విశ్వసముతో పోషించుకున్నప్పుడే మనం నిజనమైన భక్తులమవుతాం. దేహాన్ని పూర్తిగా మరచిపోవాలి. మనస్సుని కొంత వరకు గుర్తించుకోవాలి. క్రమక్రమేణ ఆత్మతత్వంలోకి ప్రవేశించాలి. దైవాన్నే స్మరిస్తూ ఉండాలి.

## 2014 నూతన సంవత్సర శుభాకాంక్షలు

– బడిపట్ల రత్నాకర్, విశాఖపట్నం

అభివందనం సజ్జన సభకు పాదాభివందనం సాక్షాత్ సద్గురు స్వరూపమునకు నూతన సం. శుభాకాంక్షలు మీకు. సహస్ర దీప కాంతిలో సాగాలి మనము ముందుకు. జీవితం అమూల్యం స్వల్పం తెలుసు మీకు. సద్వినియోగ పరుచుటకై చేరినాము ఇచ్చుటకు. భిన్నత్వములో ఏకత్వ భాగ్యమీ దృష్టి సాధువులకు. నిత్య అనిత్య వివేకముతో సాగిపోవు హంసలకు స్వస్వరూప ధ్యానము అత్యంతప్రియము మీకు. తాను తానుగా వుండట వెన్నతో పెట్టిన విద్య గురుబిడ్డలకు అనంత చైతన్య తత్వమే నేనని నమ్మే మీకు. ఆనందమేగాని అన్యము ఏదీ లేదిక మచ్చుకు జాతి వర్ణములు మాయా మోసమని ఎంచిన మీకు. లేవిక అడ్డుగోడలు దుష్ట ప్రభావములు గురుబిడ్డలకు ఆలోచన కావాలి పరిశుద్ధము మానవులకు. అప్పుడే మానవులు మానవులై సాగేరు ముందుముందుకు శాశ్వత చిరునవ్వులు మెరవాలి అందరి ముఖములపై తళుకు – తళుకు అయ్యా! దీనికి జ్ఞానము ఒక్కటే మార్గము జన్మజన్మలకు. చేతులన్నీ కలవాలి సత్యసందేశము ఇచ్చుటకు. ఏకత్వపాట పాడుతూ సాగాలి లక్ష్యం దిక్కు. సంకుచిత భావాల ఇరుకు సందుల నుంచి రావాలి లోకము బయటకు 2014కు నినాదమివ్వాలి నిరంకారీ సాధువులు బ్రహ్మమొక్కటే అడుగడ్డుగుకు క్రొత్త సంవత్సరము క్రొత్తగా ఏమి ఇచ్చింది మనకు? ఉన్నపాత మనస్సులో రావాలి క్రొత్త వెలుగు తరించుటకు. పరిశుద్ధమవాలీ మనస్సు నిలయమవ్వాలీ పవిత్ర ఆలోచనలకు. మంచి ఆలోచనే మూలము ప్రేమశాంతి సంపదలకు. శాంతి ఎవరికి నాకు మీకు అందరికి ఈ లోకముకు అవ్వాలి ఈ భూమి శాంతి నిలయము మనకు, భావితరాలకు తరతరాలకు.

కర్మయోగి హరదేవుడు ప్రభంజనమై సాగుచుండెను శాంతి స్థాపనకు. యదార్థము

ఎరుగుచున్న మానవులు ఆనందబాష్పాలతో అంకింత మవ్వుచున్నారు సద్గురు మార్గముకు. సద్గురు మార్గమే సత్యమని నమ్మిన మౌళి రత్నాకరకు అందెను అహంబ్రహ్మాస్మిఫలం. ఇదేనానినాదము. 2014ఈ లోకముకు సిద్ధించాలి శాంతి శాశ్వతానందము. సిద్ధించెను శాంతి శాశ్వతానందము సిద్ధించెను శాంతి శాశ్వతానందము తీరెను జన్మ కారణము. అహం బ్రహ్మాస్మిఅనుభూతి అనిర్వచనీయము. మదిచేరెను సొంత పురము సచ్చిదానందము!

స్వాగతం 2014 నూతన సంక్రాంతి వెలుగుకు సర్వమానవాళిలో వివేక విచక్షణలకు ప్రేమ సమత సద్భావన ఐక్యతలకు. జైజై హరదేవ! జైజై సద్గురుదేవ!

# సద్గురువు

**–ఆర్. రామసీత, కోలమూరు**

జీవ బ్రహ్మలను ఏకముచేయు, మహితాత్ముడే గురుదేవుడు, గురుదేవుని అనుగ్రహమునకు, దూరంగా ఈ ప్రపంచములో సంఖ్య ఎక్కడాలభించదు. గురువును అందరూ సమీపించగలరు. గురువుతోకలసి అందరూ జీవించ లేరు. గుర్తు తెలిపే గురువునుగుర్తించి, జీవించాలంటే, తనగుర్తులను ముందుగా చెరిపేసుకోవాలి. అప్పుడే చెడని అందము చిత్తములో నిలుచును. గమ్యము, అందరికీ ఒకటే, అయినా మనసును బట్టి ఎన్నో మార్గాలు. మార్గాలను బట్టి మహితాత్ములైనగురువులు. మార్గాలు వేరుగావున్నా గురువులంతా ఒకగమ్యం వారే, దారులువేరు, దరిఒక్కటే, ద్వారాలు వేరు ఆలయ మొక్కటే. చందన వృక్షములు, సుగంధమును వెదజల్లుతూ, తమపరిసరాలలోవున్న, వృక్షాలను సుగంధముతో నింపుతూ వుంటాయి. అలాగేగురువు తమసన్నిదిచేరిన వారికి ఆధ్యాత్మిక సౌరభంతో, నింపుతూవుంటారు. కాని ఇక్కడ మరొక ముఖ్య విషయం గుర్తుంచుకోవాలి, గ్రహించాలి, చందన వృక్షానికి సమీపముగానున్నను, అరటి, చెట్లు వెదురుచెట్లు, చందనసుగంధమును, స్వీకరించలేవు. అగాగేకొందరు గురుసాన్నిధ్యములో నున్నను, గురుదేవుని అనుగ్రహముపొందలేరు. తాబేలు తన బిడ్డపై చూపును ప్రసరించగనే బిడ్డ శక్తివంతమౌంతుంది అంటారు. అలాగే గురుదేవుడు శిష్యునిపై తన అనుగ్రహచూపులను ప్రసరించగనే, శిష్యుడు ఆధ్యాత్మిక జ్ఞానముతో శోభిస్తాడు, పరసవేది తనస్పర్శతో ఇనుమును బంగారముగా మారుస్తుంది. అలాగే గురువు తన దివ్య స్పర్శతో శిష్యుడ్ని జ్ఞానవంతునిగా చేస్తాడు. గురుభక్తి లేనివారికి, గురువు లభించినా ప్రయోజన ముండదు. అన్నం విలువ ఆకలిగా వున్నప్పుడే తెలుస్తుంది. గురువైభవము వర్ణాతీతము, గురుమహిమ అనిర్వచనీయుము. అనేక జన్మాలపుణ్యపంటగా, సత్యంతెలిపే గురువులభిస్తారు. పాడుచేచుకంటే, పుణ్యంపోతుంది. మళ్ళీ జన్మలేమిగలుతాయి. మాయనుతొలగించేందుకు, గురుదేవుడు, మన జీవితంలో ప్రవేశించాడు, ఆయన వద్దమాయలను ప్రదర్శించటం, అవివేకం, అజ్ఞానం. శ్రీ సద్గురువు బాబా గారి బాటలో, నడుచుకుంటూ, మాయను దాటి, మాధవుడ్ని సందర్శిద్దాం. మనంతరించి, ఇతరులను కూడా తరింప చేద్దాము.

# సూక్తులు

– మారం వేణుగోపాల్, ఎలబోతారం

1. వస్తు వైభవాలతో, పేరు ప్రతిష్టలతో మానసిక ప్రశాంతత దొరకదు. అంతరంగమందు ఆధ్యాత్మికంగా వున్నప్పడే సాధ్యం అవుతుంది.
2. బుద్ధి అనే కళ్ళాన్ని పరమాత్మ చేతిలో పెడితే జీవితం అనే రథం సురక్షితంగా ముందుకు వెళుతుంది (సాగుతుంది)
3. వినయం పెంచని విద్యా విలువలు లేని జీవితం వ్యర్థం.
4. విజయం ధైర్యంతో సాధ్యం, ధైర్యం పరమాత్మ సాంగత్యముతోనే లభిస్తుంది.
5. ధర్మం గురించి విడమర్చి చెప్పేవారు గొప్పవారు అవుతారు. ధర్మాన్ని ఆచరించే వారు ధన్య జీవులవుతారు.
6. మనకు ఎంత జ్ఞానం తెలుసు అన్నది ముఖ్యం కాదు, తెలిసిన జ్ఞానాన్ని ఎంత వరకు ఆచరిస్తున్నాం అన్నది ముఖ్యం.
7. మంచిగా ఆలోచిస్తే సరిపోదు, మంచి పనులు కూడా చేయాలి.
8. ఆనందం వస్తువులలో వుండదు, మనస్సులో వుంటుంది.
9. సహనం చేదుగా ఉన్నా, ఫలితం తియ్యాగా వుంటుంది.
10. నీ సంబంధాలు భగవంతునితో వుంటే నీ విజయాలు అనేక రెట్లువుతాయి.
11. మంచి ఆలోచన కలిగిన వెళే, మంచి ముహూర్తం
12. మానవత్వం మంటగలిసిన రోజు ఏడవండి, కాని మనిషి మరణిస్తే ఏడవకండీ.
13. జాతస్య మరణం ధృవం. ఏదో ఒక నాటికి ఈ దేహం నశిస్తుంది.
14. ఆచరణ లేని జ్ఞానం దీపం ముందు కూర్చొని కళ్ళు మూసుకోవటం వంటిది.
15. ఇతరుల మేలు కోరి వారి పాపాన్ని సైతం అనుభవించడానికి సిద్ధంగా వుంటారు మహాత్ములు
16. సత్యాన్ని పలకడం ద్వారా లభించే కీర్తి శాశ్వతం
17. బ్రహ్మజ్ఞానం యొక్క తత్వాన్ని తెలుసుకోడానికే సత్‌సాంగత్యం
18. భూమి మీద వర్షం పడుతున్నప్పుడు భూమి మంచిదా, కాదా, అని వాన చూడదు. అంతటా పడుతుంది. మనలో తపన వుంటే సద్గురువు కృప కూడా అందరికి సమానంగా వుంటుంది.

# సద్గురువు - ఉపకారి

– సీతామహాలక్ష్మీ, కాకినాడ

కస్తురియదిచూడకాంతి నల్లగవుండు
పరిమళించుదాని పరిమళంబు
గుణవంతులైన వారి గుణములీలాగుర
విశ్వదాభిరామ వినురవేమ

అర్థము కస్తూరి అనే సుగంధ ద్రవ్యం చూడడానికి, పైకి నల్లగా వుంటుంది. కాని దానిలో అంతర్గతంగావున్న సువాసన గప్పునపరిమళిస్తుంది. అలాగేపైకి సామాన్యులుగా కనిపించే ఆత్మజ్ఞానులై గురువుల్లో, జ్ఞానపరిమళముంటుంది, తెలుసుకొని తరించమంటున్నాడు వేమన గురువు సామాన్యుడు కాడు. గురువును నమ్మి తనని, ఆశ్రయించి, శరణాగతి పొందితే ఆయన ప్రసాదించనిదంటూ లేదు, శిష్యునకు ఏమి కావాలో తెలసు. చంటి బిడ్డఆకలి, తల్లికి తెలుసు. ఏటైముకు పాలుపట్టాలో ఏటైముకు స్నానం చేయించాలో అన్ని తెలుసుకొని ఆ బిడ్డ అడగకుండానే తల్లి కంటికి రేప్పలా చూచుకొంటుంది. అన్ని అమరిస్తుంది. అలా మనతండ్రి సద్గురువు చూస్తాడు మనము ఏమికోరనక్కరలేదు. సర్వాంతర్యామి అన్ని ఆయనకు తెలుసు. చెట్టుమీద ఎన్నో పళ్ళున్నను దోరపండునే ఏరుకుటుంది చిలక. అలాగే తనని ఆశ్రయించినవారిని, చేపనీళ్ళను ఆశ్రయించినట్లు, శిష్యుడు అయస్కాంతం ఇనుపముక్కని ఆకర్షించినట్లు వారు మనవెంట జంటగా వుండి మన ప్రార్థల కర్మలు తొలగిస్తారు. గురువుచేసే సహాయం ఇహంలో, పరంలో కూడా సౌఖ్యం లభిస్తుంది. గురుకృప అనేది కొలతలకు అందేది కాదు. మనజన్మజన్మల బంధాన్ని తొలగించి రక్షించేది గురువే. గురువు మనం గమ్యం చేరే వరకు వదలడు. ఒకగురువు గారి దగ్గర ఇద్దరు శిష్యులు వున్నారు. ఆ గురువు గారితో కలసి పక్కవూరుకి ప్రచారానికివెళుతున్నారు. ఆ శిష్యులు గురువు గారు గ్రామంచేరే లోపునే చీకటి పడింది. గురువుగారు శిష్యులు కలసి ఒక చెట్టు క్రింద విశ్రమించారు శిష్యులు గురువు గారికి సేవ చేస్తూ మీరుపడుకొండి మేముతరువాత పడుకుంటాము అన్నారు శిష్యులు. గురువుగారు కొంత సేపటి లేచి, మీరు కాసేపు విశ్రమించండి అన్నారు. గురువుగారు. శిష్యులు పడుకొన్నారు. అంతోకి ఒక త్రాచుపాము బసలుకొట్టుకొంటూ శిష్యుల వైపు వెడుతున్నది. గురువు గారు అది చూసి ఆగుఅన్నారు. ఆయనమంత్ర శక్తితో ఆగింది ఆ నాగు, వారు నిద్రిస్తున్నారు. నీకు ఏమి కావలన్నారు. గురువుగారు క్రిందటి జన్మలో మేము మనుషులం. వీరిద్దరిది పాము జన్మ. వీరిద్దరు మా రక్తం త్రాగారు. అందుచేత ఇప్పుడు వీరి రక్తం తాగుతాము అన్నది నాగు. సరే మీకు రక్తమే గదా కావాలి అని ఆ సద్గురువు తనరక్తాన్ని తీసుకోమని తనచేతిని నాగు దగ్గరపెట్టితనకు కావలసింది

తీసుకోమన్నాడు. నాగుపాము రక్తం తీసుకొని వెళ్ళిపోయింది. తెల్లవారింది గురువు గారు శిష్యులు ప్రయాణం సాగిస్తూ గురువుగారి చేతిని చూసారు. దేవా గురుదేవా అనికంగారుపడుతూ ఆ చేతిమీదగాటువాపుచూసి కంగారుగా అడిగారు ఆ శిష్యులు ఇద్దరు. అప్పుడు జరిగిన సంగతంత గురువుగారు శిష్యులకు చెప్పారు. గురువుగారు చెప్పిన మాటవిని ఆశ్చర్యచకితులయ్యారు. ప్రాణం పోసేదిబ్రహ్మ అయితే ఆ ప్రాణాన్ని తీర్చి దిద్దేదిగురువే సద్గురువులీల లెంత అని వర్ణించలేము అన్నారు శిష్యులు ఇద్దరు.

# మానవుడు - దానవుడు

**-శాంత, హైదరాబాద్**

మనిషి జన్మ చాలా విలువైనది అమూల్యమైనది శ్రేష్టమైనది కూడా. పూర్వ జన్మల సుకృతము వలన మనిషిగా పుట్ట గలిగినాము. ఈలాంటి జన్మనిచ్చిన భగవంతునికి ఏనాడు ధన్యవాదము చెప్ప లేదు.

ఎందుకంటే మనిషి జన్మ ఎందుకు వచ్చిందో తనకే తేలియదు, భగవంతుడు మనకు మనిషిగా జన్మనిచ్చి మానవునిగా ఎదగమన్నాడు. ఒక భక్తుడిగా మారమన్నాడు. తనకు తాను మేలుకో మన్నాడు.

కాని మనిషి మాత్రము దానికి విరుద్ధంగా కాలం వృధా చేస్తున్నాడు.

మనకు తెలుసు. ప్రతి యుగములో ఎంతో మంది మహనీయులు మహాత్ములు అవతార పురుషులుగా అనగా మానవ రూపముతో వచ్చి మాధవులుగా మారి పవిత్ర గ్రంధాలలో నిలిచి పోయారు. ఈనాడు కూడ వారిని భగంతునిగా కొలుస్తున్నాము. భక్త ప్రహ్లాదుడు మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, మహమ్మద్ ప్రవక్త, జీసస్, గురునానక్ వీరంతా యావత్తు మానవాళికి ధర్మసందేశాన్నిచ్చి మాధవులుగా మిగిలి పోయారు.

కాని ఈ యుగము కలియుగము ప్రపంచ మంతట కలి ప్రభావము నిండుకుని ఉంది. ఎక్కడ చూసిన పగ, ఈర్ష్య ద్వేషము హింస ఒక్కరిపై ఒక్కరు నిందల మధ్య బ్రతుకుతూ మానవత్వం మరిచి దానవునిగా మారుతున్నారు.

ఇలాంటి వారిని మానవునిగా మార్చి మహాత్ములు, మహాపురుషులుగా తీర్చిదిద్దడాని ఈ యుగములో సద్గురువు బాబా హరదేవ్ సింగ్‌జీ గారు సత్య సందేశాన్ని అందించడానికి పగలనక రాత్రనక దేశ విదేశాలు తిరుగుతున్నారు. మన మంత ఎంతో ధన్యులము.

# చందన పరిమళ బంధం

–సురేష్, యానం

**వేష భాష లెరిగి కాషాయవస్త్రముల్, కట్టగానే ముక్తి కలగబోదు తలలు బోడులైన తలపులు బోడులౌనా, విశ్వదాభిరామ వినురవేమ** ఆనాటి రెడ్డి రాజుల పాలనలో వేమారెడ్డి, బోగియై ఆత్మీయతాను రాగములకు దూరమై, సకల కర్మలయందు అధముడైన వేళ తన వదిన యొక్క ఆలోచన తత్వముతో అతనికి అత్యంత ప్రీతిపాత్రుడు సుగుణశీలి, మిత్రుడు అయిన అభిరాముని యొక్క ఆశయము, అవకాశమును, తనదిగామార్పు చేసుకోని అభిరాముని గురువు యొక్క అంతిమ ఘడియలలో శుశ్రూష చేసి, ఈ నిరంకారుని జ్ఞానము పొంది విరాగియై యోగిగా మారి ఎన్నెన్నె సూచనలు తన పద్య భాగములో విశ్లేషణ యిచ్చి...

**తల్లి కడుపునుండి పుట్టినపుడు మొదలు బట్టలేదు తుదనులేదు నడుమ బట్టగట్ట నగుబాటుకాదోక విశ్వదాభిరామ వినురవేమ** సర్వ సంగ పరిత్యాగిగా మారిన విషయ మీ అందరుకు విధితమే కాని నేటి సమయపు సద్గురువు హరదేవ్ సింగ్ జీ మహారాజు విశ్వబంధువు అయినాడు అంటే కారణం.

సూక్ష్మంతోనే మోక్షం అని చెప్పి ఆది మద్యాంతరహితాలు లేని ఈ అనంతుడ్ని జ్ఞానకక్ష్యలో సద్గురు రూపులు 3లోకాలు 9 ఖండాలు వివరించు క్రమములో మానవమాత్రులు ఎరుగనిబ్రహ్మవిద్యతో సంతసించడీ అంతర్యామి, కానిపోని ఈ కర్మలతో అవతార వాణి 141వ శబ్దము

తల్లి తండ్రుల మేని కలయికలో, మేలి సమయమందు ఫలధీకరణ జరిగి కణరూపములో తల్లి గర్భము నందు చేరి సర్వ అవయ సంపదతో నవమాసాలు పూర్తి అయిన తరువాత సాకార రూపంలో భూమి మీదకు మాయను చేదించుకోని వచ్చి మాయకు ఆకర్షితమయ్యే వారే ప్రతి ఒక్కరు ప్రతి మనిషి ఈ విధంగానే జన్మిస్తారు, కాని సత్ గురు పాదాలను తాకి, గురు స్మృతితో గురు బాటలో గురు స్మరణలో ముక్తి పొందే వారు చాలా కొద్దిమంది మాత్రమే!

ఈ క్రమములోనే వచ్చి, స్వాతి కార్తెలో ముత్యపు చిప్పలో బడ్డ స్వాతి చినుకు ముత్యముగా మారు క్రమము మీకు విధితమే! అటువంటి కోమలత్వం, నిర్మలత్వం, నిశ్చలత్మంతో చూడగానే తన్మయత్మం చెందింపచేసే రూపం ఈ సమయపు సద్గురువు శ్రీశ్రీశ్రీ హరదేవ్ సింగ్ జీ మహారాజ్ తమ గురు కరుణతో జ్ఞాన సంపన్నుడై ఈ దాసులకు జ్ఞానమిచ్చి ఆత్మోద్ధరణ చేసి విశ్వమంతా తిరుగుతూ విశ్వబంధువు అయినాడు నాటి సేఠ్‌జీ హరదేవ్ మహారాజ్

పూర్వపు స్థితితో చిన్న విశ్లేషణ

తమదైన ప్రత్యేక శైలిలో చిన్న సూచనతో జ్ఞాన శిక్ష వరప్రదాన సమయమందు తనదైన ప్రత్యేకశైలియందు క్షణంగా కూలంకుషంగా అతి జాగురకతతో, సులభతీరులో సమస్త భూప్రపంచం మీద నివసిస్తున్న మానవాళిని ఎవరిని నొప్పించక ఏర్పాటు చేసినవి పంచప్రమాణాలు.

మరి ఈ రోజు గురువిచ్చిన శ్వాసలతో, గురు స్మృతితో గురువు నుండి విడబడకుండా, మాయకు ఆకర్షితుడు అవ్వకుండా మానవత్వపు విలువలతో ఈ సంఘమునందు మనుగడ చెందుతున్నాడంటే ఈ నిరాకార జ్ఞానం పొంది, ఈ పంచప్రమాణములను అతడు తప్పక ఆచరించుచున్నవాడు అని ఈ దాసుని నమ్మకం.

పంచ ప్రమాణములందు యిమిడి ఉన్న ఖర్మలన్నియుకూడా శ్వాసలు మాత్రం కలిగిన మనిషి కోసం నిర్మితమయినవి. పంచప్రమాణములందు క్రమములో ఉన్న నాల్గవ ప్రమాణం ఉచ్చరిద్దాం. గృహస్థాశ్రమములో ఉండాలి. వేశధారి సాధువువై సమాజానికి భారంకారాదు.

ఈ విధమైన ప్రమాణాలు లేకపోయిన, మనకు గురుపాద ధూళి సోకకపోయిన అటువంటి తలంపుకే శరీరముయావత్తు యాతన పడుతుంది.

సత్‌బుద్ధితో మెలుగుతున్నమంటే సద్గురువు లభించడమే

ఎంతటి గుణ శీలుడు ఈ హరదేవుడు, నీవు ఎల్లప్పుడు పొంది లాభ పడు అంటాడు సద్గురువు పొందటము అంటే గురువాక్కు మాత్రమే! నీవు ధనవంతుడు అయ్యావు అంటే కారణం, జనన మరణ చక్రం బంధించి అక్కున చేర్చుకున్నాడు. మనము చేయవల్సిందల్లా గురు ముఖతో ఏవిధమైనటువంటి శబ్దం వచ్చిందో దానిని తు॥చ॥ తప్పకుండా పాటించడమె గురుభక్తుని లక్ష్యం.

అలసి సొలసి నిదురించిన దేహానికే కోటి సూర్యుల వెలుగువై ఉషోదయంగా మారి మేల్కొలిపి, రాజ యోగమందు గృహధర్మము పాటించుచు, నిన్ను తరచి చూస్తున్నకన్నులకు నీవు ప్రేరణ అవ్వాలని, నిన్నటి మాదిరిగానే ఈ రోజు కూడా హరదేవుని రూపం తలచి ప్రతి కార్యము నందు విజ్ఞతతో వినయముతో మెలిగి గురు ఋణం తీర్చుకొనుటకు సత్సంగమందు మహాత్ముల సేవ చేసి పునీతులం అవుదాం.

ద్వాపరయుగమందు శ్రీ కృష్ణుడితో పాటు తల్లి యశోధను, అనుంగుడు అర్జునుడ్ని, మిత్రుడుకు చేలుడిని

త్రేతా యుగమందు శ్రీ రాముడుతో,లక్ష్మణుడు, ఆంజనేయుడ్ని మనం తలుస్తున్నామంటే వీరందరు కూడ ఆయాయుగపురుషులు శ్రీరాముడు,శ్రీకృష్ణుడితో సత్సంగం, సేవ స్మరణచేయడమే!

ఈ కలియుగమందు ప్రతి మనిషి జ్ఞానం పొంది, సాధువుగా మహాత్ములుగా, మహా పురుషులుగా మార్చి సముచితమైన మార్గమునకు హద్దులుగా పంచప్రమాణాలు ఏర్పాటుచేసి సద్గురుదేవులు ఉపవాసమందు ఆహారం మాని

ఆరోగ్యం పాడు చేసుకోకుండా ఉపవాసంలో ఉపని (నిరంకారున్ని ఎరుకపరచి దీనియందు నీవు ఉన్నావని, అణువు అణువు ఉన్న నిరాకారున్ని మరచిపోని దివ్య విభూతిని నీచర్మ చక్షువులలో (కళ్ళలో) ప్రతిబింబింపజేసి, తిండితిన్న ఉపవాసమే నీరు త్రాగిన ఉపవాసమే, నిద్రలోను ఉపవాసమే! నీ ప్రతి క్రియకు ఉపవాసముతో ముడిపెట్టి మాయ నుండి విడిపించేవాడు సాక్షత్ ఈ సమయపు సద్గురువు ఒక్కడే.

అణువు అణువ అవసరంతో అనుభవిస్తున్న ఈ తరుణంలోప్రతిక్షణం మాయకు దూరంగా ఉంచడానికి ఉద్భవించినవాడు, అవతారుడు సాక్షత్ నిరంకారీ బాబా అవతార్ సింగ్ జీ మహారాజ్. అవతార వాణి యందు శబ్దము, వరుస క్రమంతో వింటూ ఉంటే అవతార్ సింగ్ మహారాజ్ గారు గురుపీఠ పద్మాసనం మీదు కూర్చుని ఉన్నట్టు శహన్‌షాబాబా నిర్వహించిన సత్సంగంలో పాల్గొన్నట్లు తీయని అనుభూతి కలుగుతుంది. అవతార్ సింగ్ మహారాజ్ కలియుగం ఎంతో మంచిది అన్నారు. ఏ యుగమందు గురువులు ఈ విధమైనటువంటి జ్ఞానప్రచారం చేయలేదు. అంతే కాదు కలియుగ పురుషులు వేల సంవ్సరాలు సమాధిలో ఉండనవసరం లేదు, అందుకే కలియుగం ఉత్తమం అన్నారు.

ఆనాటి ఆ గంధపుతోట పరిమళ సుగంధం ఈ సమయపు సద్గురువు హరదేవ్ సింగ్ జీ మహారాజ్ పాద పద్మములలో ఈ నాటి సత్సంగం.

సత్సంగం, సేవ, స్మరణతో దినము గడిచినదంటే గురువు యొక్క అపారమైనకృప కటాక్షముల మరియు సంతుమహాత్ముల ఆశీర్వాదాలుతోనే!

## సద్గురు బాబాజీ

– పి.వి. రావ్, వైజాగ్

1. మానవుడు ప్రేమకు సమర్పితుడై లోకానికి వరముగా మారును. అతనికి మనమంతా ఒకే ప్రభువైన పరమాత్మని సంతానమని గుర్తుంటుంది. మనలను తయారుచేయు వాడు కూడా ఒకే ప్రభువని గుర్తుంటుంది.

2. సంత్ మహాత్ములు లౌకిక సంపదలకు బదులు ప్రభువైన పరమాత్మ ఆధార భూతుడని నమ్మును. అతడే నిజమైన ధన – సంపద. మానవుడు గనక ఈ సంపదను పొందితే జీవన యాత్ర చక్కబడుతుంది.

3. జీవితంలో ఎప్పుడైతే సత్యమైన ప్రభువు ఆధార మగునో అప్పుడే ఆనందమగును. ఎవరి కర్మలైతే ఉన్నతమై యుండునో వారికే సత్కారము లభించును. విశాలత్వము మరియు వినమ్రభావము కేవలం చూపించుట కొరకు కాకూడదు. మానవుడు తన బలహీనత కారణంగా

ఇతరుల బలహీనతను ఎత్తి చూపును. ఇతరుల దోషముల నెంచుటకు ముందు స్వతహాగా ఆత్మనిరీక్షణ కూడా చేసుకోవాలి. గురుమతములో నుండువారు సద్గుణాలు గ్రహించగలరు. మధురమైన వాణిని (భాష) వాడుదురు తమ ఆచార వ్యవహారల ద్వారా సంపాదించుకున్న పలుకుబడిన ఎవరూ తగ్గించ జాలరు.

4. మానవ సమాజంలో భిన్నత్వం సమాజం, మానవునికి ఈ భిన్నత్వాన్ని సహజంగానే అంగీకరించ వలసి యున్నది మరియు ఇతరులను తక్కువ వారిగానూ భావించు ప్రవృత్తి నుండి కాపాడుకోవలసి యున్నది సంత్ మహాత్ములు సర్వదా అందరి ఎడల ప్రేమ మరియుఎవరియందూ ద్వేషరహిత భావాలను చూపుతూ వచ్చారు.

## జ్ఞానం పొందిన తర్వాత భక్తుడు

**– మాణిక్య ప్రభు, చేవెళ్ళ**

ఆత్మకు తృప్తికలుగుతుంది మనసుకు శాంతిలభిస్తుంది. పరమానందం పొందుతాడు పాపం నుండి రక్షింపబడి ముక్తిని పొందుతాడు కులం నుండి వెలివేసినను భయపడడు, కులము మతము అనే బంధనము నుండి విడువడును. పూజా పఠనము కర్మకాండలనుండి దూరమగును. అంధవిశ్వాసము తొలగును అపశకునములు భ్రమలు భ్రాంతులు తొలగిపోవును. రేపు ఎమిజరుగును అని భయములేకుండును. పరమాత్మనాకు తోడుగా వున్నాడు అని నిర్భయుడు అగును. ఆత్మ బలం కలుగును, ఎప్పుడునిరంకారునితో కలిసియుండి సాధ్యమయినంత వరకు ఎవరిపైన ఆధారపడకుండ యుండును. నిరంకారుని స్మరణచేత గురువుపైన పరమాత్మపె పక్కావిశ్వాసము కలిగియుండును. చెడుపనులకు దూరంగా యుండును. ఇతరులకు దుఃఖము కలిగించక సంతోషము కలిగించును. పరోపకారము చేయును. ఎవరికి కీడు చెయడు. కూర్చున్నలేచిన ఎల్లప్పుడుతుహీనిరంకార్ మైతేరి శరణ్ హా, మైనుబక్షలో అని స్మరణ చేయును. ఎప్పుడు భక్తుల మధ్యన యుండుట అలవర్చు కొనును. సత్సంగపైన రుచికలిగియుండు. ఎప్పుడు మహాత్ముల దర్శనము కొరకు ఎదరుచూచును. సద్గురు అమూల్యమైన వచనాలు విని ఇతరులకు వినిపించును. గురువు చెప్పిన మాటలను, ఆచరణలో యుంచుటకు ప్రయత్నించును నిస్వార్థమైన సేవ చేస్తాడు. అందరిమేలుకొరతాడు. ఏ సహాయం సేవ చేసి గురువు చేస్తున్నాడు అంటాడు. నేనేమి చేయలేదంటాడు. నిరంతరం నవ్వుతు ఉత్సాహంగా ఆనందంగా హుశారుగా యుంటూ జీవితం ఏలోటులేకుండా గురుచరణంలోయుంటాడు.

మానవీయ మూల్యాలు ధృఢంగా వుంటేనే ఏకత్వము వచ్చును.

**– నిరంకారీ బాబా**

**హిందీ సంత్ నిరంకారీ నవంబర్ – డిసెంబర్, 2013**

# మోక్షపద ప్రాప్తి

– డా. గోపాల్ మోహన్ సక్సేనా, రాజస్థాన్

మోక్షము అనగా నివృత్తి (యొక్క) మార్గము చాలా కష్టతరమని చెప్పబడినది. లోకంలో ప్రచలితమైన వివిధ అభిప్రాయాలు మరియు ప్రక్రియలు అధికంగా ప్రవృత్తినే జన్మిస్తున్నవి. నివృత్తి మార్గాన్ని స్పష్టంగా విశదీకరించుటలేదు. ఎలాగైతే నేమి, సమాజం మోక్షం కొరకు అనేక సాధనాలు అనుసరిస్తున్నది అందులో యోగులు యోగములయందలి విభిన్న క్రియలైన హఠయోగము, రాజయోగము, మంత్రయోగము, లయయోగము, స్వరయోగము, నాదయోగం కుండలినీ యోగం మరియు ధ్యానయోగం మొదలైన వాటి మాధ్యమంగా మోక్షపదమును చేరు ప్రయత్నంలో నున్నారు. సన్యాసులు ఏకాంతవాసం శరీరాన్ని కష్టపెట్టుట, మౌనవ్రతం, మొదలైన అనేక ఉపాయాల ద్వారా మోక్షపదమును వెదకుచున్నారు. మనం చూచినట్లయితే ఈ ఉపాయాలన్నీ పశువులలో కూడా దృష్టిగోచరమగుచున్నవి, కాని అవి ముక్తి నొందుట లేదు. ఉదాహరణకు ఎలుక ఏకాంతవాసి, కోతి కందమూల ఫలాలను భక్షించును, చేపలు సదా పవిత్రస్నానము లాచరించుచున్నవి, గాడిదలు సదా ధూళితో శరీరమును కప్పుకొనుచున్నవి, సర్పములు ఇల్లులేకనే నివసిస్తున్నవి, అలాగే అనేక క్రిమి కీటకాదులు మౌనవ్రత ధారణి కలిగి యున్నవి, అయినా కాని ఇవన్నీ ముక్తులు కాజాలవు, భోగయేనులు వశీభూతములు కనుక.

విభిన్న గ్రంధములు మరియు సంత్ మహాత్ములు మోక్షపద ప్రాప్తి యొక్క మార్గము సూచిస్తూ సంతులసేవ మరియు సద్గురువు యొక్క దయలను గురించి ప్రశంసించారు. సాధువుల సేవ గర్వమును విడనాడి సత్యమైన ధ్యాసతో చేస్తే సుఖములభించుట ఏగాక జనన-మరణముల అంతము లభించును, కాని సాధువు సరైన వాడైయుండి పూర్ణ సంత్ మహాత్ముడై కూడా వుండాలి. అందుకే అన్నారు పూర్ణసంత్ కేవలం సద్గురు వేనని, ఎందుకంటే సద్గురువు అటువంటి యుక్తి నిస్తాడు కనుక ఆయుక్తివలన నవ్వుతూ, తింటూ – త్రాగుతూ సహజావస్తలో ముక్తి ప్రాప్తిస్తుంది. ఆవాగమనం అనే జనన-మరణ బంధనం తొలగించే శక్తి కేవలం సద్గురువునందే కలదు – అందుకే ఆయనను పూర్ణ గురువన్నారు మరి. అటువంటి పూర్ణ గురువెవరికైతే దొరకునో వారి భాగ్యరేఖ మారిపోవును. అంటే వారికి మోక్ష పదము లభించును. గురువే హరిదర్శనాన్ని కలిగిస్తాడు.

ఎందుకంటే గురువు హరిని దర్శించియున్నాడు కనుక హరిని దర్శించిన వారు తిరిగి గర్భవాసంలోకి వెళ్ళరుకనుక పూర్ణ గురువును

కలవనంతవరకు మోక్షము సంభవం కాజాలదు. ప్రభువైన పరమాత్మను దర్శించి ప్రభువు యందు నిజమైన ద్యాసకలిగియుండి నిష్కపటమైన భక్తితో నుండిన వారికి అంతఃకరణం ప్రేమ మరియు మైత్రితో పూర్తిగా నింపబడి యుండును అంటువంటి వ్యక్తులు పాపులతో కూడా పాప వ్యవహారం చేయకుండుటే గాక కుటిలవ్మైన వారితో కూడా ప్రియ భాషణచేయుదురు. అటువంటి మానవుల గుప్పెట్లో ముక్తి ఇమిడియుండును, వారి అధీనంలో అధికారికంగా వుండును.

కేన ఉపనిషత్ ప్రధమ ఖండము లోని రెండవ మంత్రములో ఇలా చెప్పబడినది, ఏదైతే మనసుకు కారణమైయున్నదో ప్రాణమునకు ప్రాణమైయున్నదో శ్రోత్ర ఇంద్రియమై (చెవి)కి శ్రోత్రమై యున్నదో మరియు చక్షు ఇంద్రియ (కన్ను)మునకు చక్షువైయున్నదో అటువంటి పరమతత్వమును జ్ఞానులు తెలుసుకొని జీవనముక్తులై ఇహలోకమునుండి వెళ్ళిన పిదప జన్మరాహిత్యము నొందినవారై జనన- మరణములకతీతంగా నుండును. కఠోపనిశత్తు ఒకటవ అధ్యాయము మూడవ పంక్తి 15వ మంత్రముననుసరించి శబ్దరహిత, స్పర్శరహిత, రూపరహిత, రసరహిత, గంధరహితమైన అవినాశి అనంతపరిధి లేని మరియు ఆత్మకంటే కూడా శ్రేష్టమైన సర్వదాసత్యతత్వమైయున్న ఆపరమాత్మను తెలుసుకొంటారో వారు మృత్యుముఖమునుండి సదా తప్పించుకోబడుదురు.

ముండ కోపనిషత్ 3,4, ఖండము 2, మంత్రము 7లో స్పష్టంగా ఇలా చెప్పబడియున్నది మృత్యువు అనంతరం బ్రహ్మజ్ఞాని అవస్థఏమిటి అంటే, 15 కళలు, సంపూర్ణ ఇంద్రియాలు వాటి - వాటి దేవతలలో కలిసిపోవును, మరి సమస్థకర్మలు, జీవాత్మ ఇవన్నీ పరమ అవినాశియైన పరమాత్మ పరబ్రహ్మలో ఏకమై పోవును.

గ్రంథాలను ఎంత పరిశోదించినా వెతికినా ప్రతిచోట ఇదే లభిస్తుంది. అదేమంటే సద్గురువు నుంచి నిర్గుణ అవినాశిని తెలుసుకుంటేనేభవ సాగరాన్ని దాటగలము అని, కాని కేవలం తెలుసుకొంటే సరిపోదు. గ్రంథాలననుసరించి మోక్షపదప్రాప్తి కొరకు ఈ నిరాకారుని తెలుసుకొని వీనిలో జ్యోతిని వెలిగించి జీవితాంతం స్మరించుకోవలసియున్నది, అంతకాలం వరకూ ఈ నిరంకారుని స్మరణలోనే వుండాలి. శ్రీమద్భగవత్ గీత 8వ అధ్యాయంలో శ్రీకృష్ణభగవానుడు అర్జునికేం చెప్పాడంటే, ఎవరైతే అంత్యకాలంలో నాస్మరణే చేస్తూ శరీరాన్ని త్యజింతురో వారు నా స్వరూపమే అగుచున్నారు, ఎందుకంటే అర్జునా! ఏభావాన్నైతే మనిషి అంత్యకాలంలో స్మరిస్తూ శరీరాన్ని త్యజిస్తాడో అతడు దానినే ప్రాప్తిస్తాడు. మనుజుడు ఏ భావాన్నైతే చింతన కలిగియుండునే ఆ భావాన్నే అంత్యకాలంలో కూడా స్మరిస్తూ వుంటాడు. అర్జునా! బ్రహ్మలోకంతో సహ అన్ని లోకాలు పునరావృత్తమయ్యే టటువంటివి. అనగా వాటిని పొంది తిరిగి ఈ సంసారము లోకి రావలసి యుండును కాని అర్జునా! నన్ను ప్రాప్తించిన వారికి పునర్జన్మ లేదు. భగవద్గీత 13వ అధ్యాయంలో కూడా ఇలా స్పష్టంగా లిఖించబడియున్నది అర్జునా! ఎవరైతే ప్రకృతినీ - పరమాత్మను (ఈ రెండింటినీ)

వేర్వేరుగా తత్వము ద్వారా తెలుసుకొందులో అట్టి వారందరూ పునర్జన్మలోకి తిరిగి వెళ్ళరు.

పైన తెలుపబడిన సంక్షిప్తమైన అధ్యయనం ద్వారా ఏమి స్పష్టంగా తెలుస్తుందంటే మోక్షపద జిజ్ఞాసువుల పూర్ణ సద్గురులైన బ్రహ్మజ్ఞాని సంత్ యొక్క చరణాలలో నిష్కపట సేవాభావంతో నమస్కారంచేసి ఈ పరబ్రహ్మను తెలుసుకోవాలి, మరి ఈ విశ్వాత్మ అవినాశిలో చిత్తమును స్థిరపరచి అంతిమసమయంవరకూ వీని స్మరణను చేయుచూ శరీరాన్ని విడవాలి. విదితమైన దేమంటే జీవితాంతం ప్రభువు స్మరణ చేయుటవలన జీవితం కూడా అధిక సుఖమయంకాగలదు, తటస్థము, నమ్రతాభావం, ప్రేమ, సత్కారము, సత్ చరిత్రమొదలగు సద్గుణాలు జీవితంలో నింపబడతాయి.

**అనువాదం: పి.వి. రావు, వైజాగ్**

# భక్తి గీతం

**- సి. హెచ్. జననీశ్వరి -** తెనాలి

## సృష్టిలోని మనిషి జన్మధన్యం

ప॥ సృష్టిలోని జీవులలోన–మనిషిజన్మధన్యం
జ్ఞాని జన్మ అన్నిటికన్నా – నిత్యమె ఆనందం ॥సృష్టిలోని॥

చ॥ మానావాళి జీవితమే ఓ – మధురమైన వరములే
సుఖదుఃఖ కలనేతలతో – ఆశా జనకమైన
అడుగడుగున అవరోధాలు – అధిగమించినప్పుడే
విజయపథంలోనికి తానే – ముందు నిలువ గలుగునులే ॥సృష్టిలోని॥

చ॥ కామక్రోధ లాభములే – నరక ద్వారములులే
అహంకార మమకారములే –ఎప్పుడు నీకు శత్రువులే
సత్ గ్రంథ పఠనంతోనే – నీ బ్రాంతి తొలగునులే
సత్సంగ సాధనతోనే – నీదృష్టి మారునులే.... ॥సృష్టిలోని॥

చ॥ ఆధ్యాత్మిక మార్గంలోని – నిన్ను నడుపు వైరాగ్యం
సాధకునిలో చివరివరకునూ–తోడు నిలుచువైరాగ్యం
మతిబుద్ధి చిత్తాలను – శుద్ధి చేయు వైరాగ్యం
నిరతిశయా నందనీకూ – అందించు వైరాగ్యం ॥సృష్టిలోని॥

**(వరస: పాలరాతి మందిరాన పడతి బొమ్మ అందం)**

# భక్తి గీతం

- సుశీలా రాణి(రజియా)- హైదరాబాదు

## నివేదన

దాసిని, తప్పులు దండముతో సరి
దయగల స్వామిని నీవని చేరితి
బ్రోచే దాతలు ఎవరికి ఎవరో
కాచే దొరవు నీవని నమ్మితి ॥దాసిని॥

1. సృష్టికి మూలం నీవని తెలిసితి
సర్వపోషణం నీవని నమ్మితి
సర్వం శక్తుల సారము నీవని
నామది నిన్నే నెరనమ్మితిని ॥దాసిని॥

2. అంతర్యామి ఆశ్రిత రక్షక
అజరామరముల శాశ్విత నాయక
అక్షర రూపక శక్తిదాయక
అనంతరూపా,అఖిలాండ పోషక ॥దాసిని॥

3. నిగమాగమముల సారమునీవే
జీవకోటికాధారము నీవే
సర్వవిద్యలకు మూలము నీవే
ముక్తి, మోక్షపు కొరకే నీవే ॥దాసిని॥

4. దీనబంధు నామ ధేయక
దయార్ధ సింధు జగధోద్ధారక
పాపహరణ పావన చరణ
పాహి.....పాహి మొరలిడుదేవా ॥దాసిని॥

**(వరుస .... స్వతంత్ర)**

# మానవ జీవితం ఒక ఆట-ఆనందంగా జీవించాలి

**- బాల సరస్వతి, కె.పి.హెచ్.బి. హైదరాబాద్**

మానవజీవితం అతి విలువైనది. ధన సంపదలతో దీనికి విలువ కట్టలేము. మనిషిలోనే శ్రేష్టమైన బుద్ధి సంస్కారాలువున్నాయి. నిజానికి జీవితం చాలా అందమైనది. జీవితం ఒక ఆట, యాత్ర కూడాను. అందరు గమ్యం తెలియని జీవనయాత్ర సాగిస్తున్నారు. మరి గమ్యం తెల్సుకోవాలంటే సద్గురు హరదేవ్ సింగ్ జీ మహారాజ్ జ్ఞానం పొంది నేను ఆత్మ పరమాత్మ నిరాకారుడని తెల్సుకొని తుహీనిరంకార్, తుహీనిరంకార్ అని స్మరిస్తూ జీవనయాత్ర సాగిస్తే గమ్యం సుఖంగా చేరుకోగలము. నేడు పెద్ద పెద్ద పదవులలో వున్న వారైనా స్థితిమంతులై వున్న వారైనా వారి అహంకారంలో సుఖం ఎండ మావిలా అయిపోయి, సైన్సు అభివృద్ధితో పాటుఇంటింటా అభివృద్ధి గంగలా ప్రవహించింది.కానీ నైతికలోపం, చెడు సంస్కారాలు దాన్ని మురికి కాలువలా చేసాయి. జీవితంలో ఆనందం, సుఖశాంతులు ఎలా కలలులా మిగిలిపోతున్నాయో పరిశీలిద్దాము.

1. కోరికలతో ఇతరులను చూడటం ప్రమాదకరం : దనం, సాధనాలు వృద్ధి అవుతువచ్చాయి కానీ కోరికలు తగ్గటం లేదు. ప్రతీ మనిషిలో అసంతృప్తియే, చాలా మంది మా కవివున్నాయి, ఇవి వున్నాయి అనే మనసులో ఇంకా ఏవోకావాలనిపిస్తుంటుంది. ఇటువంటి కోరికలు అసంతృప్తిని, ఖాళీని మాత్రమే నింపాయి.కోరికలకు అంతం లేదు. కోరికలు అంతరిక శక్తులను నష్టపరుస్తాయని గుర్తించుకోవాలి. జ్ఞానం పొంది కోరికలు లేని వ్యక్తి అసలైన ధనవంతుడు.

2. సంతృప్తిలేని జీవితంలో ఆనందం వుండదు: వున్న దానితో సుఖం పొందుతూ తృప్తిగా జీవించడమనేది మనచేతిలోనేవుంది. తినడం, నిద్రించడం,కర్మలో పరిస్థితులలో, అన్ని సాధనాలను ఉపయోగించుకోవడంలో, పనిలో, వ్యాపారంలో, ఆనందం అనుభవించాలని సంకల్పం చేయాలి. ఆనందమే జీవితం. ఆనందం పొందే అధికారం అందరికీ వుంది.ఎప్పుడు శాంతంగా ప్రసన్నంగా తృప్తిగా, సంతోషంగా వుండే వారే సత్యమైన జ్ఞానులు నిత్య సంతోషులు తృప్తిగా జీవించగలరు.

3. పాపపుణ్యఖాతాలు ఎక్కువ వున్నా ఆనందం వుండదు. ఈ ప్రపంచంలో నాల్గువైపులా ద్వేషం, భ్రష్టాచార సామ్రాజ్యం నడుస్తుంది. పాపులతో పాటు పాపం యొక్కపలుకుబడి ఎక్కువగా వుంది. కలియుగాంతంలో పాపులు ఎక్కువ సుఖమనుభవిస్తారు. పుణ్యాత్ములు కష్టపడతారు

అంటారు. పాపులది బాహ్యానందం జ్ఞానీ ఆత్మల ఆనందం అంతర్ముఖంగా వుంటుంది. మనుష్యులు ధనంలోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఇది మనిషియొక్క పెద్ద పొరపాటు. ధనం అవసరమే కానీ లోభం వినాశన కరమైనది. పాపం మనసును పాడుచేస్తుంది. కానీ పాడైన మనస్సులో సుఖం నిలచి వుండదు. పాప ఫలితాన్ని భగవంతుని దర్బారులో ఎవరూ తప్పించుకొని పోలేరు అని మరువ రాదు పుణ్యం వల్ల ఆత్మకు ఆనందం కల్గుతుంది. పుణ్యానికి ధనం అవసరం లేదు. పుణ్య మనగా ఇతరులకు సుఖానివ్వటం.

4. చెడు ఆనందాన్ని దోచుకొంటుంది : కొందరు ప్రతీ విషయాన్ని చెడు దృష్టితో చూస్తూ నలువైపులా ఆనందం వ్యాప్తించి వున్నపుడు కూడా వ్యాకులతపడుతుంటారు. చెడు ఆలోచనలు ఆనందాన్ని నష్టపరుస్తాయి. మనసులో చెడు చేరడం వల్ల ఉన్న ఆనందం కాస్త సమాప్త మైపోతుంది. శుభ భావనతో జరిగేదానినుండి ఆనందాన్ని పొంది, జరగని దానిని వదిలి వేయాలి.

5. ఉదయం లేచినది మొదలు మనసును ఆనందమైన ఆలోచనలతో నింపుకోవాలి. ప్రతీ సూర్యోదయానికి ముందు లేచి ప్రకృతిలోని ఆనందాన్ని ప్రాణేశుడైన నిరాకార పరమాత్మను స్మరిస్తూ మాట్లాడుకోవాలి. ప్రపంచ నాటకంలో నా పాత్ర ఎంత అందమైనది ఆహా! భగవంతుని ఎంత అందమైన ఆట ఇది. దీనిలో ఎంత మంది పాత్ర ధారులున్నారు ఒకరిపాత్ర రెండవవారితో కలవదు. ఈ నాటకంతోపాటు డైరెక్టరు పరమాత్మకూడా చాలాచాలా అద్భుతం, ఆత్మను శ్రేష్టమైన ఆలోచనతో నింపుకోవాలి. నేను భగవంతుని సంతానాన్ని భాగ్యవిధాత బిడ్డను, సద్గురుజ్ఞానంతో పరమాత్మను తెల్సుకున్న అదృష్టవంతురాల్ని, నా సంకల్పాలే భగవంతుడు. అన్న నిశ్చయం వుండాలి. నిరాశ, ఉదాసీనత, హీనభావన మరియు చెడు భావనల లాంటి ఆలోచనలకు వీడ్కోలు పలకాలి. సత్సంగము, సేవ, స్మరణలతో నిత్యానందాన్ని పొందాలి.

6. సుఖానివ్వండి, ప్రశంసించండి, ప్రోత్సహించండి: ఇతరులకు సుఖానిచ్చేవారు సుఖంగా వుంటారు. ఇతరులను ప్రశంసించటం వలన ప్రేమతో కూడిన వాతావరణం ఏర్పడుతూ ఆనంద తరంగాలు లభిస్తాయి. ఇతరుల భావనలను కించ పరచరాదు. మానవునికి మంచిగా మాట్లాడేందుకు నోరు, ఇతరులలో ఉల్లాసం, ఉత్సాహం పెంచేందుకు శ్రేష్టమైన బుద్ధి వుంది. ఆనందాన్ని పంచే వారు ఆనందంగా, సంతోషాన్ని పంచేవారు సంతోష ప్రదమైన ఖజానాగా అవుతారు.

మానవ జీవితం ఒక ఆటకాబట్టి ఆనందంగా జీవించాలి అంటే సద్గురు జ్ఞానం పొంది తరింతురు గాక".

# బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం మొదటి రోజు 66వ నిరంకారీ సంత్ సమాగం ఢిల్లీ 23-11-2013

**– దాట్ల విజయకుమారి, ఏలూరుపాడు**

సాధు మహాపురుషుల్లారా ప్రేమతో చెప్పండి ధన్ నిరంకర్.

క్రిందటి సంవత్సరం నవంబర్ మొదటి వారంలో ఇలాంటి సమాగం ఇదే సమాగం గ్రౌండ్‌లో జరిగింది. 24 సంవత్సరాలుగా నిరంతరం ఈ సమాగాలు జరుగుతూ వచ్చాయి. ఇంతరకు ముందు ఈద్ ఘా, నిరంకారీ కాలనీ, రామ లీలా గ్రౌండ్ వెనుక, ఇండియా గేటులోని శక్తి ఘాట్ గ్రౌండ్లలో జరుపబడ్డాయి. 1987/88 నుంచి సమాగం గ్రౌండ్లో జరుపబడుచున్నది. ప్రతి సంవత్సరం దీనిలో మార్పులు చేస్తూ విస్తరింపచేస్తూ, స్వర్గ తుల్యం వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ప్రేమ, భక్తి వాతావరణం నెలకొల్పబడుతుంది. 2012వ సమాగం తరువాత దాసుడు యూరోప్, అమెరికా, కెనడా, మహారాష్ట్ర, ఉత్తరఖండ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్ బీహార్, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతీయ వాసులను దర్శించాడు. భక్తులు సామాజిక భాధ్యతతో పాటు ఈ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఉంటారు. ఇక్కడి యువత యొక్కఆలోచన, భావన సామాన్య మానవులకన్నా భిన్నంగా ఉంటూ సేవా ధృక్పదాన్ని కలిగి ఉన్నారు.

వడోదర – గురురాత్ ప్రాంతీయ సమాగంలో భాగంగా రన్ ఫర్ ఒనెస్స్ మారథాన్ రేస్ (పరుగు పందెం) ఏకత్వ భావనాన్ని పెంపొందించే దిశగా నిర్వహించారు. ఈనాడు ప్రపంచానికి ఇది అత్యవసరం. ఈ సమాజం చెదిరి, విభజింపబడి ఉన్నది కావున ఇలాంటి సమాగాలు చాలా అవసరం.

మనమంతా పంచతత్వాలతో చేయబడిన బొమ్మలము. ఏకత్వ భావన ఒక మానసిక స్థితి దీనిని సాధించిన వారు. స్వయముగా కాక ఇతరులకు కూడా ఆ ఆనందాన్ని పంచగలరు.

కాని మనిషికుల, మత, వర్ణ, దేశ బేధాలతో కూడి ఉన్నారు. దీని కారణంగా ప్రపంచమంతా భిన్నత్వంతో ఉంది. మహాత్ములంతా అందరినీ సమన్వయంతో నడిపించేప్రయత్నం చేస్తున్నారు.

బర్మింగమ్ (లండన్)లోని సింఫనీ హాల్‌లో జరిగిన నిరంకారీ అంతర్ రాష్ట్రీయ సమాగం (NIS) లోని విషయం హర్మోనీ : దీని భావన ఏమనగా సమన్వయంతో బేధభావాలు వీడి కలిపిమెలసి జీవించట

మహాత్మ గాంధీ తెలిపినట్లుగా No culture can exist in isolation. We cannot exist in iso-

lation Each human being is dependent on others or family members wherever we live or work ఏ సంస్కృతీ ఒంటరిగా ఎదగలేదు. ఒంటరిగా ముందడుగు సాధించలేము. మనము ఎక్కడ ఉన్నా. ఏపనిలో నైనా ఇతరులపై ఆధారపడి ఉంటాము.

కావున Interdependence - we want strong support from others. Such dependence should not be motivated by selfishness మనము ఇతరుల యొక్క బలమైన సహాయ సహాకారములను ఆశిస్తాము. ఈ బాంధవ్యాలు స్వార్థపూరితమై ఉండకూడదు. ఇతరులపై ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండటాన్నే హార్మోని అంటారు. ఇటువంటి ధర్తి స్వర్గాన్ని తలపిస్తుంది.

ఐక్యరాజ్య సమితి నవంబరు 16న International Day of Tolerance అంతర్ రాష్ట్రీయ సహనశీలతా శాంతియుత సహనశీలత నినాదములతో బైకు ర్యాలి నిర్వహించారు. మనిషి ఈ నినాదాలను పలుకుతున్నాడే తప్ప తన నిత్య జీవితంలో వస్త్రధారణ , భాష , దేశ సంబంధిత బేధాలను విడనాడటం లేదు. ఈ దృక్పదం వలన సంకీర్ణ భావాలు , అందోళనలకు లోనవుతాము. పుష్ప గుచ్ఛంలోని భిన్న రూపు , రంగు , సువాసనలు కలిగిన పుష్పాలు ఒకే చోట ఇమిడి ఉంటూ భిన్నత్వంలోని ఏకత్వాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలోని మానవులు కూడా ఈ మానవీయ గుణాలను కలిగివుంటే ఏకత్వము , సహనశీలత్వముతో జీవించగలము. మనము మన ప్రతిబింభాన్ని ఎదుట వారిలో చూడగలగాలి. భగవంతుడు అందరిలో ఆత్మ స్వరూపంగా ఉన్నాడనే దృష్టిని మనమందరమూ కలిగి ఉండాలే కాని శరీర భావంతో చూడకూడదు. సద్గురువు ఇచ్చిన జ్ఞాన దృష్టితో సర్వదా, సర్వత్రా ఉన్న నిరాకారుణ్ని దర్శించగలుగుతున్నాము. అప్పుడు దివ్యత్వము ఉంటుంది.

అందరినీ దేహ దృష్టితో చూస్తూ భగవంతుని అంశం అయిన ఆత్మను విస్మరించటమే నేటి మానవుని పతనానికి దారి తీస్తుంది. మానవుడు రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తూ చిన్న శిశువుల్ని సైతం నిర్దాక్ష్యంగా బలిగొంటున్నాడు. కాని ఈ సంత్ సమాగములలో భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శిస్తున్నాము. వివిధ రాష్ట్రాల గాయకులు, వక్తలునేపాలి. కన్నడ, ఒరియా, దొంగ్రి, సింది, పంజాబీ, హిందీ, ఆంగ్ల బాషా ప్రవచనాలలో బాబాజీ సందేశాన్ని వెలుగెత్తి చాటారు.

అందరిలో భగవంతుడ్ని దర్శించిన కారణంగా బేధాలకు అతీతంగా ఉండగలుగుతున్నారు. యుగాయుగాలుగా ఋషులు, మహాపురుషులు, పీర్‌పైగంబర్లు మానవుడు ప్రేమ సుగంధాన్ని నలుదిశలా వెదజల్లాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. హజ్రత్ మొహమ్మద్ శ్రీరామచంద్రమూర్తి,

గురు నానక్ దీనికి భిన్నంగా వ్యవహరించలేదు. దేహధారులమైన మనము మానవీయ గుణాలను ప్రదర్శించాలని కోరారు. అజ్ఞానములో ఉన్న మానవుడు విషపూరితమైన వాక్కులకు ప్రభావితుడై ఈర్షా, ద్వేష, వైరాలకు లోనై ఇతరులకు హాని కలుగచేస్తాడు. కొందరు సంత్ మహాపురుషుల సందేశములను, వారి మాటలకు వక్రీకరిస్తున్నారు. దీని వలన మానవుడు సంకుచిత భావాలనుండి బయటపడలేకపోతున్నాడు. సంత్ మహాపురుషులను ఆశ్రయించటం వలన వారు మానవుని సంకుచిత భావాలనుండి బయటపడలేకపోతున్నారు. సంత్ మహాపురుషులను ఆశ్రయించటం వలన వారు మానవులకు సరియైన మార్గనిర్దేశం చేస్తారు. అజ్ఞానంలో ఉన్నవారు, సంకుచిత భావాలు కలవారు, తమ స్వార్థం కోసం మతము పేరు చెప్పి మానవుల మధ్య గొడవలు సృష్టిస్తారు. సత్యాన్ని మరగున పరచి వారు మానవుణ్ణి ఈ వికృత క్రీడలో పావులుగా మారుస్తున్నారు. భగవద్ సంబంధం లేని కారణంగా మనము సత్యాన్ని దర్శించలేక పోతున్నాము. ఆలోచనలు విషతుల్యం అవ్వటం మూలంగా కర్మలు కూడా వాటినే ప్రతిబింబిస్తున్నాయి. రాముడు రహీము ఒక్కరే. మానవులంతా ఒక్కటే. మనమందరమూ ఒకే ముడి పదార్థముతో చేయబడిన బొమ్మలమే దానవత్వం... మానవత్వంగా, ద్వేషం... ప్రేమగా మారాలి.

డెంగూ జ్వరం ఒక చిన్న దోమ ద్వారా మనిషిని శారీరకముగా నిర్వీర్యుడ్ని చేస్తుంది. ఆ విధంగానే వ్యతిరేకపు ఆలోచనలు (ఈర్ష, ద్వేశము, అసూయ) కూడా మానవుణ్ని మానసికంగా నిర్వీర్యుణ్ని చేస్తాయి.

ఒక వ్యక్తి 20 సంవత్సరాలు గమనించిన తర్వాత తనకు అర్థమైన విషయం ఏమనగా – రైలు గేటు మూసినప్పుడే రైలు వెళ్తుందని తెలుసుకున్నానని తెలిపాడు. ఆ విధంగానే నేడు మానవుడు భగవంతుణ్ని తెలుసుకునే విషయములో సమయాన్ని అనవసరంగా వృథా చేసుకుంటున్నాడు.

అహంకారం, సంకుచిత భావాలు ఉన్నచోట ఆనందం ఉండదు, ప్రేమ, జాలి, కరుణ, దయ ప్రశాంతతను చేకూరుస్తాయి. మాటలు మధురంగా ఉండాలి. కఠినమైన మాటలు ఇతరుల హృదయాలను గాయపరుస్తాయి. మానవుని ఆయుషు తక్కువ కాబట్టి అందరు సుమతిని, జాగృతిని కలిగి ఉండాలి. మన ఆయుషు 100 సంవత్సారాలు అయినప్పటికీ జీవితం క్షణభంగురము. కాబట్టి ఆనందంగా జీవించండి. పరమాత్మతో యోగమవ్వమని సంత్ మహాపురుషుల సందేశం.

విశ్వ మానవ సౌభ్రాతృత్వం మరియూ ఏకత్వం ద్వారా భూమిని నరకంగా కాక స్వర్గంగా మార్చవచ్చు.

పరమాత్ముని కృప అందరిపై వర్షించాలని కోరుతూ, ధన్ నిరంకార్ జీ.

# బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం రెండవ రోజు
# 66వ నిరంకారీ సంత్ సమాగం ఢిల్లీ 24 11 2013

**– దాట్ల విజయకుమారి, ఏలూరుపాడు**

సాదు మహాపురుషుల్లారా ప్రేమతో చెప్పండి ధన్ నిరంకర్,

మనం విజయం సాధించవలసిన దానిలో విజయం సాధించటం వలన మాత్రమే అనేక రంగాలలో విజయం సాధించగలము. మనం ఆత్మను కోల్పోవటం ద్వారా ప్రాపంచిక వస్తువులు పొందటం వలన ప్రయోజనం ఏమిటి?

సంత్ మహాపురుషులు ప్రాపంచిక విజయాలకు వ్యతిరేకం కాదు. ఈ క్రమంలో మానవత్వం కోల్పోవద్దని హితవు పలుకుతున్నారు. ఈ విలువలు అత్యంత ముఖ్యమైనవి. విజయాలు సాధించటం కంటే ముందు మానవుడిగా జీవించటం ముఖ్యం. ప్రతిభావంతులు కూడా ఇది లోపిస్తే విలువ లేనటువంటివారు అవుతారు. మనం ఎంతో సాధించామని అనుకున్నప్పటికి వాస్తవంగా సాధించినది శూన్యం. దీనిని మంచి గుణములతో నింపుకోవాలి.

खफन में यारों जेब नहीं रहते మనము ఈ ప్రపంచంలోకి పిడికిలి బిగించి వస్తాయి. కాని వెళ్ళేటప్పుడు ఖాళీ చేతులతో వెళ్తాము. మనం వెంట వచ్చే సంపదను సంపాదించాలి. సమయం నిలువైనది. దానిని వృధా చేయకండి.

ఈ బంగారు అవకాశం యొక్క విలువను తక్కువ చేయకండి. అంధులుగా ఉండకండి. దీనిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమస్తం కోల్పోతాము . సమస్తం కోల్పోతాము . కబీరు దాసు , మీరా బాయి మొదలగు భక్తులు చేరుకున్న గమ్యాన్ని మీరు చేరుకోండి. ఉత్సాహంతో ఉన్నత శిఖరాలను అధిరోహించండి. ఈ సత్యాన్ని ఎదుర్కోండి. ఈ జీవన ప్రయాణంలో ఎదురయ్యే సమస్యలను తప్పించుకోకుండా వీటిని సమర్ధవంతముగా ఎదుర్కోనే శక్తిని సమకూర్చుకోండి. నడిచే బాటలో ఉన్న ముళ్ళను ఒకొక్కటి ఏరివేస్తూ నడిచేకన్నా మంచి పాదరక్షకలు ధరించి నడిస్తే ఆ ముళ్ళు మనల్ని బాధించవు.

మనము వర్తమానంలో జీవించటం వలనే పూర్ణత్వం లభిస్తుంది.

ఒక ఇంట్లో ఇంటి యజమాని తన మిత్రునితో ఒక గదిలో సంభాషిస్తున్నాడు. అదే సమయంలో ముఖద్వారం వద్ద అతని భార్య గట్టిగా తలుపు తడుతూ కేకలు వేస్తుంది. వేనుక ద్వారం వద్ద తన పెంపుడు కుక్క మొరుగుతుంది. నీవు ఏ తలుపు ముందు తెరుస్తావు అని స్నేహితుడు ప్రశ్నిస్తాడు. యజమాని ఈ విధముగా చెప్పాడు నేను వెనుక ద్వారం తెరువటానికి ప్రాధాన్యత ఇస్తాను. ఎందుచేతనంటే తలుపు తీయగానే అది ప్రేమతో తోకాడిస్తూ నా చెంత చేరుతుంది. అలా కాకుండా ముఖద్వారం

తలుపు తెరుస్తే నా పెంపుడు కుక్క ద్వారా పొందిన ప్రేమను కోల్పోతాను. అంతే కాక నా భార్య రావటం వలన ఆవిడ అరుపులు ఓ అరగంట వరకు కొనసాగుతాయి.

అల్పవిషయాల యందు సమాయాన్ని వృధా చేయకుండా ఉపయోగపడే విషయాలయందు సమయాన్ని ఉపయోగిచుకోవాలి. మంచి చెడులు మన ఆలోచనా ధోరణులలోనే ఉంటుంది కాని, వాస్తవంగా మంచి చెడులు లేవు. సత్యాన్ని మనం ఆధారం చేసుకోవాలి. సత్యమే పూర్ణం, కావున సత్యము తోనే మనము యోగం కావాలి. ఈజ్యోతినే మనం అందరిలో దర్శించి దాని గుణగణాలను కీర్తిస్తూ ఈ విశ్వం యొక్క శ్రేయస్సుకు పాటుపడాలి. ప్రతి శ్వాస ఈ పరమాత్మ ఎరుకలో ఉండేటట్లు మనం ప్రార్థించాలి. ఎందుకనగా ఈయన అద్యంతములందు కలవాడు.ఎందుచేతనంటే భూత, వర్తమాన, భవిష్యత్తులలో ఉండేవాడు ఈయన ఈయనే మనకు నిజ ఆధారం మరియు మనకు తోడ్పడేటటువంటివాడు. ఈ విశ్వమంతా ఆయన ఆధీనములోనే ఉంది. మన జీవితకాలమంతా ఈ పరమాత్మ మనకు తోడూ నీడ అయి ఉంటాడు. భగవంతుడు ఎప్పుడు మానవుని ద్వారానే సహాయం చేస్తాడు.

పరమాత్ముని కృప అందరిపై వర్షించాలని కోరుతూ ధన్ నిరంకార్ జీ!

## బాబాజీ ప్రవచనం సంక్షిప్త తెలుగు భావానువాదం మూడవ రోజు 66వ నిరంకారి సంత్ సమాగం ఢిల్లీ 25/11/2013

– దాట్ల విజయకుమారి, ఏలూరుపాడు

సాధుమహాపురుషులారా ప్రేమతో చెప్పండి ధన్ నిరంకార్.

ఈ రోజు మధ్యాహ్నం నుంచి ఈ విశాలమైన సమాగంలో మధురమైన మాటలు వింటూ ఆనందిస్తున్నాము. మొన్న, నిన్నటి లాగే ఈ రోజు కూడా ఇక్కడ అమృత ధార ప్రవహిస్తుంది. ఇక్కడ స్నేహ పూరిత కళ్యాణకారి మరియు యదార్థ వాతావరణము నెలకొని ఉన్నది. మహాపురుషులు ఈ అమృతవాక్కులు మనకు జీవనాధారం కావాలి. దీనిని స్వీకరించిన వారు సుఖ సంతోషాలను కలిగి ఉన్నారు. మనము ఇక్కడ పరమాత్మ యొక్క కృప కొరకు ప్రార్థన చేస్తున్నాము. మనము అమృతం స్వీకరించే వారిలాగే ఉండాలి. కాని విషము స్వీకరించేలా ఉండకూడదు.మనోబుద్దులు విషం (విషయాలు) వైపు ఆకర్షింపబడకుండా అమృతాన్ని అందరికీ పంచాలి. ఇక్కడ గడిపే సమయమే అత్యంత విలువైనది. మరియు సదుపయోగపడేది. మానవుడుతన దీర్ఘకాల జీవితములో పరమాత్మ సత్యము, ప్రేమ సమభావము, మధురమైన మాటలపై దృష్టిని సారించటం లేదు. ఈ గుణములు కలవారు పూరిగుడిసెలో నివసించినా ధనవంతులే. లేనివారు శ్రీమంతులైనా దరిద్రులే. ఆ గుణములతో

జీవించువారికి యుగాలు క్షణములుగా ఇతరులకు క్షణాలు యుగాలుగా గడుస్తాయి.

సాధు మహాపురుషులు కూడా లోభత్వాన్ని కలిగి ఉంటారు. కాని అది భగవదంతుని యందు మరియు సత్యమునందు కలిగి ఉంటారు. వారు ప్రేమపిపాసులు మరియు కళ్యాణకారులు. వీరు, పొందిన దాని పట్ల సంతృప్తి చెందక మరింత సేవ, సత్సంగము కావాలని కోరుకుంటారు. నేటి మానవుడు మానవతా విలువలను అర్థం చేసుకో లేకపోతున్నాడు.

ఈ రోజు దాసుడికి Global Gandhi Foundation పురస్కారము ఇచ్చారు. ఈ పురస్కారం దాసునికి వ్యక్తిగతంగా కాక మన మిషన్ యొక్క విలువలకు, సిద్ధాంతములకు ఇవ్వబడినది. ఈ పురస్కారాన్ని మిషను ముందు తీసుకు వెళ్తున్న మీకు (భక్తులకు) అంకితం చేస్తున్నాను. మానవతా విలువలను పెంచే సంస్థగా ఇచ్చిన గుర్తింపే ఈపురస్కారం.

ప్రపంచ వ్యాప్తంగా ప్రేమ, నిష్కామ భావము, ఏకత్వ భావముల ఎడల మనము కట్టుబడి ఉండటం వలన ఈ ప్రపంచం నివాసయోగ్యంగా ఉంటుంది. సంసారంలోని వ్యక్తులు ఆదర్శంగా భక్తులను కాకుండా అంధకారంలో ఉన్న మానవులను అనగా వైరద్వేషాలను దొంగతనాలను ప్రోత్సహించేవారినే అనుకరించి అనుసరిస్తున్నారు.

కలియుగంలోనే కాక అన్ని యుగాలలో కూడా చెడుకు ఆకర్షితులైన వారున్నారు. ఎందుచేతనంటే, సత్యము త్యాగాన్ని కోరుతుంది. అది కష్టం కాబట్టి తేలిక మార్గాన్ని అవలంభిస్తున్నారు. అయినప్పటికీ సంత్ మహాపురుషులు సత్యప్రచారాన్ని ఆపకుండా మానవతా విలువలను పెంపొందించటానికి తమ జీవితాలను అర్పణచేసారు.

వేర్వేరు ప్రాంతాలనుండి మహాపురుషులు తమ గృహముల వద్ద ఎన్నో పనులను వదలుకొని ఇక్కడ సమాగములో పాల్గొనేందుకు వచ్చారు. వారి వారి బాషలలో వారి భాషలో భగవంతున్ని కీర్తిస్తూ ప్రేమ సందేశాన్ని వ్యాప్తం చేస్తున్నారు. ఈ మిషన్ విశ్వమానవాళికి చెందినది. ప్రతి ఒక్కరు భిన్నత్వము ఏకత్వ సుగంధాన్ని వ్యాప్తి చేస్తున్నారు.

మానవత్వాన్ని వ్యాప్తం చేసే విశాలమైన దృష్టి కలిగినటువంటి వారు మహాత్ములు. ఈ దృక్పదముతో సమాగమునకు రావటం వలన స్వర్గతుల్యమైనటువంటి సుగంధమైన వాతావరణం ఏర్పడింది. మన సమాగము ఎల్లప్పుడూ ఇలాంటి అనుభూతినే కలుగచేస్తుంది

ఈసమాగంలో సమాజాన్ని తిరోగమన స్థితికి తీసుకొని వెళ్ళే మరియు హాని కలిగించే ఆలోచనలపై దృష్టిని కేంద్రకరిస్తారు. మానవుడుని జాగృత పరచటానికి మరియు సమయం దాటిపోకుండా మేల్కొలపటానికి పదే పదే హెచ్చరిస్తున్నారు. నష్టము జరిగాక మేల్కొన్నా ఉపయోగం లేదు. అందుచేతనే

బుద్ధి వక్రీకరించక మునుపే బాల్యములోనే త్యాగబుద్ధిని కలిగి ఉండి ఈ సత్యాన్ని ఆవిష్కరించుకొవాలి.

అహంకారం ఉన్న చోట శాంతి ఉండదు. అధికారం. హోదా. చతురతలనే సంపదగా భావిస్తాము. వీటి యందు జాగ్రత్త వహించాలి. అహంకారానికి మూలకేంద్రాలు ఇవి.

మనిషికి తృప్తి లేదు. అవసరాలను తీర్చగలము కాని కోరికలను కాదు.

ఈ రోజు తనయుడు ఆస్తికోసం తండ్రిని హతమార్చటానికికూడా వెనుకాడటం లేదు. ఈ దిగజారుడు తనానికి, పతనానికి నీచత్వమే కారణం.

సంత్ మహాపురుషులు తామిచ్చిన సందేశానుసారమే జీవిస్తూ, నమ్రత, దాస భావనకలిగి ఉంటారు.

మానవుడు ఎల్లవేళలా పొగడ్తలను ఆశిస్తూ విమర్శలనుసహించడు. అత్తగారు కొత్త కోడలితో నీవు పక్కింటి ఆమెతో జాగ్రత్తగా ఉండు, ఆమె ఎప్పుడూ అబద్ధమే పలుకుతుంది. అని హెచ్చరించింది. ఇంతక్రితం మీరిద్దరూ మాట్లాడుకోవటం చూసాను, మీరిద్దరూ ఏమి మాట్లాడుకున్నారు అని అడిగింది అత్తగారు. దానికి కోడలు మీరు చాలా మంచి వారు అని చెప్పింది ఆవిడ అని తెలిపింది. దానికి అత్తగారు, ఆమె అప్పుడప్పుడు నిజాలు పలుకుతుందిలే అని బదులిచ్చింది.

సంత్ మహాపురుషులు ఇతరుల మాటలు పట్టించుకోకుండా, తమ మనసాక్షినే అనుసరిస్తారు. యుగయుగాలలో సమాజం వీరిని దారి తప్పిన వారిగా ముద్ర వేసారు. మహానీయులు అందరి యొక్క బాగునే కాంక్షిస్తారు. తమకంటే ఇతరులకు ప్రాధాన్యతనిస్తారు. వారు మానవత్వాన్ని సరియైన రీతిలో ప్రకటిస్తారు.

ధార్మికత అంటే విలువలతో కూడిన జీవితాన్ని సాగించటమే కాని ఏదో ఒక కట్టడం యొక్క పేరు కాదు. మనం వారధులు కట్టడం యొక్క పేరు కాదు. మనం వారదులుకట్టాలే కాని అడ్డుగోడలు కట్టకూడదు. మానవుడు మానవత్వాన్ని ప్రదర్శించాలి. ప్రేమతత్వాన్ని పటిష్టపరచాలి. వర్తమానంలో మానవత విలువలు బలహీనమవుతున్నాయి. ఈ విలువలు క్షీణిస్తే ఏమీ మిగలదు. దిగజారిపోయే ఈ విలువలు ప్రేమ వలన మాత్రమే తిరిగి బలపడతాయి. మానవతా విలువలను స్థాపించటం నేటి పరిస్థితులలో అత్యంత ఆవశ్యకము. అప్పుడే సమాజము బాగు పడుతుంది. లేని యెడల శిథిలమై పోతుంది.

So let us value human values అంటే మానవత విలువలకు తగిన ప్రాముఖ్యతనిద్దాము పరమాత్ముని కృప అందరిపై వర్షించాలని కోరుతూ ధన్ నిరంకార్ జీ !

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

JANUARY 2014
Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012-14




Devotees in Washington (U.S.A.) welcoming Satguru Babaji and Pujiya Mataji on their reaching there



Satguru Babaji blessing devotees in European Nirankari Sant Samagam in Frankfurt (Germany)



Satguru Babaji blessing devotees in a Samagam organized in Denvar (America). He is flanked by Pujiya Mataji

**Posted at Hyderabad. Prescribed dates 7th & 8th**
**Dates of Publication : 27th & 28th**
**Advance Month**